# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి | మంగళవారం, | పేజీలు : 8
సంపుటి : 2 సంచిక : 211 | మే 28, 2024 | వెల : రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI


## ఫోన్ ట్యాపింగ్ కేసులో...
# కీలక పరిణామం



హైదరాబాద్: తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామాలు చోటు చేసుకోబోతున్నాయి. ఈ కేసులో రాధాకిషన్ రావు ఇచ్చిన కన్ఫెషన్ స్టేట్ మెంట్ తో మరోసారి దర్యాప్తు బృందం స్పీడ్ పెంచింది. ఇప్పటివరకు పోలీసుల చుట్టూ తిరిగిన కేసు ఇప్పుడు రాజకీయ నేతల మెడకు చుట్టుకునే అవకాశం ఉంది. దీంతో ఆ నేతల విచారణకు రంగం సిద్ధమవుతోందని, పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తర్వాత మరిన్ని అరెస్ట్ లు ఉండే అవకాశం ఉందని ప్రచారం సాగుతోంది.

# కోట్లాది రూపాయల కుంభకోణం జరిగిందని అంటున్నారు: సామ రామ్మోహన్ రెడ్డి



హైదరాబాద్: బీజేపీ, బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలపై టీపీసీసీ మీడియా కోఆర్డినేటర్ సామ రామ్మోహన్ రెడ్డి మండిపడ్డారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. సివిల్ సప్లయ్‌లో అవినీతి జరిగిందని బీఆర్ఎస్, బీజేపీ ఆరోపణలు చేస్తున్నాయని తెలిపారు. 11 వందల కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని బీజేపీ అంటుంటే, 600 కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని బీఆర్ఎస్ అంటోందని చెప్పారు.

తెలంగాణలో పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఎన్నడూ సన్న బియ్యం ఇవ్వలేదని తెలిపారు. మధ్యాహ్నం భోజనంతో పాటు అన్ని కాలేజీల్లో సన్న బియ్యంతో భోజనం పెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోందని చెప్పారు. తమ సర్కారు చిత్త శుద్ధితో పని చేస్తోందని తెలిపారు. పౌరసరఫరాల శాఖలో కుంభకోణాలు చేసింది బీఆర్ఎస్ నాయకులేనన్నారు. బహిరంగ చర్చకు కరేటీఆర్ సిద్ధమా అని ఆయన సవాలు విసిరారు. కిషన్ రెడ్డి కంటే గొప్పోడు కావాలని మహేశ్వరెడ్డి చూస్తున్నారని అన్నారు.

## ఎన్నికల ప్రచారంలో కుంగిన స్టేజ్..
# రాహుల్ గాంధీకి తప్పిన పెను ప్రమాదం



ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ బీహార్‌లోని పోలిగంజ్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో తమ ఎంపీ అభ్యర్థి లాలూ ప్రసాద్ కుమార్తె మిసాభారతిని గెలిపించాలని ఆకాంక్షించారు. ఆ సమయంలో రాహుల్ గాంధీతో పాటు పలువురు స్థానిక కాంగ్రెస్ నేతలు వేదికపైకి వచ్చారు. ప్రతి ఒక్కరూ తనకు మద్దతు ఇవ్వాలని కోరుతూ రాహుల్ ప్రజలకు అభివాదం చేశారు. ఈ క్రమంలో ఆయనకు అనుకోని ఘటన ఎదురైంది.

వేదిక ఒక్కసారిగా కుప్పకూలింది. వెంటనే అప్రమత్తమైన రాహుల్ గాంధీ.. బ్యాలెన్స్ చేసుకున్నారు. ఆయన భద్రతా సిబ్బంది రాహుల్‌ను కిందపడకుండా కాపాడారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేతలు కూడా తమ కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ క్షేమంగా ఉన్నారని, ఆయనకు ఏమీ కాలేదని ప్రకటించారు. ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.


# మధ్యంతర బెయిల్
## పొడగింపు కోరిన కేజ్రీవాల్



న్యూఢిల్లీ: ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మరో వారం రోజులు పాటు తన తాత్కాలిక బెయిల్ ను పొడగించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆయన ఎక్సైజ్ పాలసీ స్కామ్ లో మనీ లాండరింగ్ కేసు కింద అరెస్టయినప్పటికీ ప్రస్తుతం తాత్కాలిక బెయిల్ పై బయట ఉన్నారు. పిఈటి-సిటి స్కాన్, ఇతర వైద్య పరీక్షలకుగాను తన తాత్కాలిక బెయిల్ ను పొడగించాలని కోరుతూ ఆయన పిటిషన్ వేశారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మరోసారి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మరో వారం రోజుల పాటు జూన్ 7 వరకు తన మధ్యంతర బెయిల్ పొడిగించాలని కేజ్రీవాల్ పిటిషన్ వేశారు. అనారోగ్య కారణాల దృష్ట్యా వైద్య పరీక్షల కోసం కేజ్రీవాల్ గడువు కోరినట్లు తెలుస్తోంది. బరువు తగ్గడం, కీటోన్ లెవెల్స్ పెరగడంతో పెట్ సిట్ స్కాన్ చేయించుకోవాల్సి ఉందని ఆయన పిటిషన్ లో తెలిపారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ స్కామ్ కేసులో ఈడీ అధికారులు కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేయగా, జూన్ 1వరకు ఆయనకు సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు ఇప్పటికే జూన్ 1 వరకు కేజ్రీవాల్ కు తాత్కాలిక బెయిల్ ఇచ్చింది. లోక్ సభ ఎన్నికల ప్రచారానంతరం తిరిగి లొంగిపోయి జూన్ 2 వరకల్లా కారాగారానికి తిరిగి రావాలని షరతు కూడా అప్పుడే విధించింది. కాగా తన మధ్యంతర బెయిల్ ను వారం రోజులు పొడగించాలని కోరుతూ కేజ్రీవాల్ తాజాగా పిటిషన్ వేశారు. ఆయన అరెస్టు అయ్యాక దాదాపు 7 కిలోల బరువు తగ్గారు.

# వేములవాడ రాజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం వేములవాడ రాజన్నఆలయానికి భక్తులు పోటెత్తారు. వేసవి సెలవులు ఉండటంతోపాటు సోమవారం కావడంతో రాజన్న ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే భక్తులు రాజన్న దర్శనం కోసం భారీగా చేరుకున్నారు. పుణ్య స్నానాలు ఆచరించి ఆలయ ప్రాంగణంలో ద్వీపాలు వెలిగించారు. అయితే, పెద్ద ఎత్తున భక్తులు రావడంతో క్యూలైన్లు నిండిపోయాయి. దీంతో రాజన్న దర్శనానికి సుమారు 5 గంటల సమయం పడుతోంది. ఆలయంలో కోడెమొక్కులు చెల్లించేందుకు కూడా భక్తులు భారీగా వేచి ఉన్నారు. కాగా, భక్తుల ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.



# తెలంగాణ చిహ్నం, గీతంపై సీఎం రేవంత్ ఫోకస్



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమాయత్తం అవుతోంది. రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా పదేళ్ల తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఈ ఏడాది జూన్ 2న తెలంగాణ అవతరణ వేడుకలను అద్భుతంగా చేయాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరుండి అన్నీ చూసుకుంటున్నారు. తెలంగాణ జాతీయ గీతాన్ని స్వరపరచడానికి ఇప్పటికే కీరవాణితో చర్చలు జరిపారు. తాజాగా తెలంగాణ రాష్ట్ర అధికారిక చిహ్నంపై చిత్రకారుడు రుద్రరాజేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించారు. పలు నమూనాలు పరిశీలించిన సీఎం రేవంత్.. ఒకటి ఫైనల్ చేశారు. తుది నమూనాపై రేవంత్ పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల కవి అందె శ్రీ మరియు స్వరకర్త ఎంఎం కీరవాణితో సమావేశమై 'జయ జయహే తెలంగాణ' అనే రాష్ట్ర గీతం గురించి చర్చించారు. కవి మరియు గేయ రచయిత అందె శ్రీ రాసిన పాటను అధికారిక పాటగా స్వీకరించారు ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రభుత్వం. కీరవాణి 'నాటు నాటు' పాటకు ఆస్కార్ అవార్డు మరియు గోల్డెన్ గ్లోబ్ అవార్డు గ్రహీత మరియు అతని పేరుతో మరెన్నో ప్రశంసలు పొందిన అవార్డులు. స్వరకర్త జాతీయ అవార్డు గ్రహీత కూడా.




## సంపాదకీయం

మంగళవారం, మే 28, 2024

# అవగాహనతోనే థైరాయిడ్ దూరం....

1965న ఏర్పడిన 'యూరోపియన్ థైరాయిడ్ అసోసియేషన్'కు గుర్తుగా ప్రతి ఏటా 25 మే రోజున 'ప్రపంచ థైరాయిడ్ దినం' నిర్వహిస్తూ, థైరాయిడ్ రుగ్మతలకు గల కారణాలను, నివారణ మార్గాలను, తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించుట జరుగుతున్నది. 25 నుంచి 31 మే వరకు ప్రతి ఏట 'అంతర్జాతీయ థైరాయిడ్ అవగాహన వారం' కూడా నిర్వహించడం ఆనవాయితీగా మారింది. 25 మే 2008 నుండి ప్రారంభమైన ప్రపంచ థైరాయిడ్ దినం వేదికగా థైరాయిడ్ రుగ్మతలు, జాగ్రత్తల పట్ల ప్రజల్లో అవగాహన కోసం ప్రసార మాధ్యమాలు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమ వేదికలు, సభలు, సమావేశాలు, చర్చలు, విద్యాలయాల్లో పోటీలు లాంటి కార్యక్రమాలను నిర్వహిస్తారు. ప్రపంచ థైరాయిడ్ దినం-2024 నినాదంగా "అవగాహన, నిర్ధారణ, శ్రేయస్సుకు థైరాయిడ్ ఆరోగ్య పోషణ" అనబడే అంశాన్ని తీసుకున్నారు. సీతాకోక చిలుక ఆకారంలో ఉన్న థైరాయిడ్ వినాళ గ్రంథి మెడ కింది భాగంలో ఉంటుంది. ఎండోక్రైన్ వ్యవస్థలో భాగమైన థైరాయిడ్ గ్రంథిలో రెండు రెక్కల్లాంటి ఆకారాలను 'లోబ్స్' అని, వాటిని కలిపే కణజాలాన్ని 'థైరాయిడ్ ఇస్తుమస్' అని అంటారు. శరీరంలో జరిగే జీవక్రియలను నియంత్రించే టి4 (థైరాక్సిన్), టి3 (ట్రైఅయొడోథైరోనిన్), పెప్టైడ్ హార్మోన్ అనబడే కాల్సిటోనిన్ హార్మోన్లను స్రవిస్తుంది. థైరాయిడ్ హార్మోన్లతో సక్రమ జీవ క్రియ రేటు, గుండె పనితనం, మహిళల్లో రుతు చక్ర నియంత్రణ, కండర/జీర్ణ క్రియ విధులు, మెదడు అభివృద్ధి, ఎముకల పటిష్టత, ప్రోటీన్ సంశ్లేషణం, పిల్లల శారీరక అభివృద్ధి లాంటి ముఖ్య విధులను నిర్వహిస్తాయి. మెదడు కింది భాగాన ఉన్న పిట్యుటరీ గ్లాండ్ స్రవించే 'థైరాయిడ్ స్టిమ్యులేటింగ్ హార్మోన్, టియస్‌హెచ్ కారణంగా థైరాయిడ్ క్రియాశీలత ఆధారపడి ఉంటుంది. థైరాయిడ్ హార్మోన్లు అవసరం కన్న అధికంగా లేదా తక్కువగా స్రవించడం వల్ల పలు రుగ్మతలు కలుగుతాయి. అయోడిన్ లోపంతో థైరాయిడ్ వాపు (థైరాయిడిటిస్), గాయిటర్ (థైరాయిడ్ ఎన్లార్జిమెంట్), థైరాయిడ్ నోడ్యూల్స్, కాన్సరస్ ట్యూమర్, థైరాయిడ్ సర్జరీ, జెనెటిక్ ప్రీడిస్పొజిషన్, ఆటోఇమ్యున్ గ్రేవ్స్ డిసీజ్, కాంజెనిటల్ సమస్యలు, థైరాయిడ్ స్టార్మ్ లాంటివి థైరాయిడ్ రుగ్మతలకు కారణం అవుతాయి. థైరాయిడ్ గ్రంథి అతి చురుకుగా పని చేసినపుడు 'హైపర్ థైరాయిడిజమ్' రుగ్మత కలిగి చేమట పట్టడం, ఆందోళనలు, రుతుస్రావం తగ్గడం, ఆకలి పెరగడం లాంటి రోగ లక్షణాలు కనిపిస్తాయి. థైరాయిడ్ గ్రంథి చురుకుదనం అతిగా తగ్గితే 'హైపోథైరాయిడిజమ్' రుగ్మత కలిగి బరువు తగ్గడం, ఒత్తిడి పెరగడం, అతిగా రుతుస్రావం లాంటి వ్యాధి లక్షణాలు కలుగుతాయి. భారత దేశ జనాభాలో 42 మిలియన్ల ప్రజలు థైరాయిడ్ రుగ్మతలతో బాధ పడుతున్నారు. థైరాయిడ్ రుగ్మతల్లో హైపర్ థైరాయిడిజమ్, హైపో థైరాయిడిజమ్, గాయిటర్, థైరాయిడ్ కాన్సర్, థైరాయిడిటిస్ లాంటి రుగ్మతలు ముఖ్యమైనవి. థైరాయిడ్ రుగ్మత ఉందని తెలియని ప్రజలు కూడా అసంఖ్యాకంగా ఉండటం విచారకరం. ఉత్తర భారతంలో హైపో థైరాయిడిజమ్ రుగ్మత అధికంగా బయట పడుతున్నది. ప్రతి 8 మంది మహిళల్లో ఒకరికి థైరాయిడ్ సమస్య టియస్‌హెచ్ ఉందని అంచనా. అయోడిన్ లోపం వల్ల గాయిటర్ వ్యాధి 200 మిలియన్ ప్రజల్లో ఉందని తేలింది. థైరాయిడ్ సంబంధ వ్యాధి నిర్ధారణకు టి3, టి4, టియస్‌హెచ్ హార్మోన్ల స్థాయిని నిర్ధారిస్తారు. కాల్సిటోనిన్ స్థాయిని బట్టి థైరాయిడ్ కాన్సర్‌ను నిర్ణయిస్తారు. థైరాయిడ్ రుగ్మతలకు చికిత్సలుగా థైరాయిడ్ సర్జరీ, మెడికేషన్, రేడియోఆక్టివ్ అయోడిన్, రేడియేషన్, హార్మోన్ పిల్స్, రీకాంబినంట్ హ్యూమన్ టియస్‌హెచ్ విధానాలను వాడతారు. థైరాయిడ్ సమస్యలకు విరుగుడుగా ప్రోటీన్, కాల్సియమ్, అయోడిన్, మెగ్నీసియం, సిలినియం, ఐరన్, విటమిన్ల ఆహారాన్ని తీసుకునేలా జీవనశైలిని మార్చుకోవాలి. అయోడిన్ లోపం ప్రధాన కారణంగా గుర్తించి థైరాయిడ్ సమస్యలకు పిల్లలు లోను కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. సముద్ర ఆహారం, పాల ఉత్పత్తులు, అయొడైజ్డ్ ఉప్పు లాంటివి థైరాయిడ్ గ్రంథికి ఆరోగ్యాన్ని సమకూర్చుతాయి. పొగ/ఆల్కహాల్ త్రాగడం మానుకోవడం, పోషకాహారం తీసుకోవడం, ఒత్తిడిని జయించడం, నిద్రకు తగిన సమయాన్నివ్వడం, ఉదయ భానుడి కిరణాలు సోకేలా చూసుకోవడం, క్రమశిక్షణతో కూడిన దినచర్యను పాటించడం, తరుచుగా పరీక్షలు చేయించుకోవడం లాంటి జాగ్రత్తలతో థైరాయిడ్ రుగ్మతలకు దూరంగా జీవించవచ్చు.


తెలంగాణ రాష్ట్రంలో
www.telanganakeratam.net
తెలంగాణ కెరటం
TELANGANA KERATAM
తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు విలేకరులు కావలెను
రాష్ట్రంలో జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా స్టాఫ్ ఫోటోగ్రాఫర్లు,
జిల్లా క్రైమ్ రిపోర్టర్లు, నియోజకవర్గం ఆర్.సి ఇంఛార్జీలు,
మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అక్రమాలను బయటకు తీయాలనుకుంటున్నారా
అయితే తెలంగాణ కెరటం యాజమాన్యంతో
చేతులు కలపండి మేము మీ వెంట ఉంటాం.
అర్హత నిజం నిర్భయంగా రాయగలిగే సత్తా ఉండాలి
అదే మీ అర్హత.
సంప్రదించండి : 97033 50663


# సేవాధోరణితో మీసేవ కేంద్రాలు పని చేయాలి

### -అదనపు చార్జీలు వసూలు చేస్తే -కఠిన చర్యలు.ఆధార్ సెంటర్స్ సమస్యలు

### - స్త్రీ నిధి ,వన్ స్టాప్ సర్వీసెస్ -సేవలపై రివ్యూ సమావేశంఈ డిస్టిక్ మేనేజర్ సందీప్



**తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి మే 27:**ప్రజాసేవ కర్తవ్యంగా మీసేవ సెంటర్లు పనిచేయాలని ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ సందీప్ తెలిపారు.సమీకృత కలెక్టర్ కార్యాలయంలో యన్ ఐ సి హాల్ నందు ఈఎస్డి కమిషనర్ ఆదేశాలు,జిల్లా కలెక్టర్ సూచనల మేరకుఆధార్ సెంటర్లో సమస్యలు, వన్ స్టాప్ సర్వీసెస్,ఆధార్ సెంటర్స్ సమస్యలు, స్త్రీ నిధి ,వన్ స్టాప్ సర్వీసెస్ సంబంధిత విషయాలపై మీసేవ కేంద్రాల , వన్ స్టాప్ సెంటర్ ఆధార్ సెంటర్ నిర్వాహకులతోఈ డిస్టిక్ మేనేజర్ సందీప్ సమీక్షించారు.ఈ సందర్భంగా వారికి పలు సూచనలు చేస్తూ సేవా దృక్పథంతోమీసేవ కేంద్రాలు పని చేయాలని ప్రభుత్వం పొందుపరిచిన ధరలను సమాచార బోర్డు ఏర్పాటు చేసి ఆ ధరలకే ప్రజల సేవలను అందించాలన్నారు ఆధార్ సమస్యలు లేకుండా చూడాలని ప్రతి ఒక్కరికి యూజర్ ఐడి పాస్వర్డ్ ఇవ్వడం జరిగిందని మీసేవ కేంద్రాల పనితీరును జిల్లాలో ఆకస్మికంగా ఎప్పుడైనా తనిఖీ చేయవచ్చని తనిఖీ చేసినప్పుడు ప్రజల నుండి ఫిర్యాదులు అందినట్లయితే ఎటువంటి చర్యల కైనా వెనుకాడబోమని చెప్పారు మీసేవ కేంద్రాలకు ప్రజలు వచ్చినప్పుడు వారితో క్రమశిక్షణగా మెలగాలని, సమావేశంలో చర్చించిన అంశాలను ప్రతి ఒక్కరు మీసేవ సెంటర్లో అమలుపరిచి సేవా దృక్పథంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డి ఎం టి ఎస్ టి ఎస్ శశికాంత్, డి ఎం సి ఎస్ సి స్త్రీ నిధి,మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీల నిర్వహణ స్పెషల్ ఆఫీసర్ మరియు కార్యదర్శులకు పెనుభారం

### - లక్షల్లో పేరుకుపోయిన బకాయిలు అప్పులు చేసి గ్రామపంచాయతీలను

### - నిర్వహిస్తున్న -కార్యదర్శులుకార్మికులకు జీతాలు ఇవ్వలేని దుస్థితిలో గ్రామ పంచాయితీలులక్షల కొద్ది పేరుకుపోతున్న విద్యుత్ బకాయిలు



**తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి మే 27** భారతీయ జనతా పార్టీ చిగురుమామిడి మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక ఎంపిడిఓ కి గ్రామ పంచాయతీ కార్యదర్శుల మరియు పారిశుధ్య కార్మికుల సమస్యల పరిష్కారానికై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ బీజేపీ మండల కమిటీ నాయకులతో కలసి గ్రామపంచాయతీ ల సమస్యలపై చిగురుమామిడి మండలం లోని పలు గ్రామాల్లో పర్యటించడం జరిగింది.చాలా గ్రామపంచాయతీ లలో పరిస్థితి దారుణంగా ఉంది. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత కొరవడింది,కార్మికులకు జీతాలు ఇవ్వలేని దుస్థితిలో గ్రామ పంచాయితీలు ఉన్నాయి,ట్రాక్టర్ మరియు ట్యాంకర్ల కిస్తీల చెల్లింపులకూ నిధులు లేవు,లక్షల కొద్ది పేరుకుపోతున్న విద్యుత్ బకాయిలు,కనుమరుగు అవుతున్న పల్లె ప్రకృతి వనాలు,కానరాని మంకీఫుడ్ కోర్టులు. పై సమస్యలపై స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శుల వివరణ కోరగా కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే 15 వ ఆర్థిక సంఘం నిధులు ఎథవిధిగా వస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ఇవ్వాల్సిన రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు గత కొన్ని నెలలుగా ఇవ్వడం లేదు తద్వారా గ్రామపంచాయతీ ల నిర్వహణ చాలా దారుణంగా ఉంది పారిశుధ్య కార్మికుల జీతాలు గత 4 నెలలగా పెండింగ్ లో ఉన్నాయి.గ్రామ పంచాయితీల్లో మైనర్ రిపేర్స్, విధి దీపాల నిర్వహణ కోసం,నల్ల నీటి పైపులైన్ల లీకేజీల పరిష్కారానికై గ్రామ పంచాయతీ కార్యదర్శులు లక్షల్లో అప్పులు చేసి ఇబ్బందుల్లో ఉన్నారు.ఇక మహిళా పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి ఇంకా దారుణం నెల నెల జీతం ఇంట్లో ఇవ్వకుండా పంచాయతీల నిర్వహణకే ఖర్చు చేస్తుండడంతో ఇంట్లో భర్త అత్తమామలతో పలు సమస్యలు రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంపై పల్లెవాసులు నిరసన వ్యక్తం చేస్తున్నారు.కొత్తగా కొలువుదీరిన రాష్ట్ర సర్కారు గత 4 నెలలుగా గ్రామపంచాయతీ లపై దృష్టి పెట్టకపోవడం మూలంగా పై పనులన్నీ ఎక్కడికక్కడ ఆగిపోయి అధ్వానంగా కనిపిస్తున్నాయి. కనీసం జీపీ సిబ్బందికి జీతాలు ఇచ్చుకోలేని, కరెంట్ బిల్లులు చెల్లించలేని దుస్థితిలో మగ్గిపోతుండగా, ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామ పంచాయతీలకు రావాల్సిన బకాయిలు విడుదల చేయాలని లేని పక్షంలో పారిశుధ్య కార్మికులు మరియు ప్రజలను ఏకం చేసి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుల ద్వారా పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ దృష్టికి తీసుకువెళ్లి రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున ధర్నా చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చెప్యాల మురళి మనోహర్,బీజేపీ మండల ఉపాధ్యక్షులు కంది శంకర్,మాజీ మండల అధ్యక్షులు అచ్చ రవీందర్ బీజేవైఎం నియోజకవర్గ కన్వీనర్ జేరిపోతుల శ్రీనివాస్,ఓబీసీ మోర్చ మండల గర్డస్ సతీష్,జిల్లా కార్యవర్గ సభ్యులు ముంజ చంద్రయ్య,బూత్ అధ్యక్షులు శ్రీమంతుల వెంకటస్వామి,నిమ్మ రమాకాంత్ రెడ్డి,గుల్ల సంపత్,పత్తెం మొగిలి,కోయేడ శేఖర్,ఓబీసీ మండల కార్యదర్శి నడిగొట్టు కిరణ్, బీజేపీ నాయకులు పింగిలి రామ్ రెడ్డి,అభిలాష్, నట్ నరేందర్ రెడ్డి,గంద్రత్ రామన్న,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు..

# పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ ను పకడ్బందీగా నిర్వహించాలి

### - జూన్ 4న జరగనున్న మల్కాజ్గిరి ఏడు పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్

### - మల్కాజ్గిరి జిల్లా రిటర్నింగ్ అధికారి గౌతమ్







**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, మే 27 (తెలంగాణ కెరటం)** సోమవారం రోజున విసి మీటింగ్ హాల్లో మేడ్చల్, మల్కాజిగిరి, కుత్బుల్లాపూర్, కూకట్పల్లి,ఉప్పల్, ఎల్ బి నగర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గాల ఏఆర్వోలతో కౌంటింగ్ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 4న జరుగుతున్న ఓట్ల లెక్కింపును ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పగడ్బందీగా నిర్వహించాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద తీసుకోవలసిన చర్యల గురించి ఏఆర్వోలకు కలెక్టర్ సూచనలు చేశారు. జూన్ 4వ తేదీన ఉదయం ఎనిమిది గంటలకు కౌంటింగ్ ప్రక్రియ మొదలు పెట్టాలన్నారు. కౌంటింగ్ కు కావలసిన టేబుల్స్ నియోజకవర్గాల వారీగా మేడ్చల్ 28, మల్కాజిగిరి 20, కుత్బుల్లాపూర్ 28, కూకట్ పల్లి 20, ఉప్పల్ 20, ఎల్ బి నగర్ 28, సికింద్రాబాద్ కంటోన్మెంట్ 14, మరియు పోస్టల్ బ్యాలెట్ కు 20 టేబుల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మేడ్చల్, మల్కాజిగిరి, కుత్బుల్లాపూర్, కూకట్ పల్లి, ఉప్పల్, నియోజకవర్గాలకు కౌంటింగ్ కేంద్రాలు హోలీ మేరీ కాలేజీలో నిర్వహించడం జరుగుతుంది. ఎల్ బి నగర్ నియోజకవర్గానికి గానూ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ సిఎస్ఐ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ టెక్నాలజీ వెస్లీ కాలేజీలో కౌంటింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందనీ తెలిపారు . అన్ని నియోజకవర్గాల పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ హోలీ మేరీ కాలేజీలో నిర్వహించడం జరుగుతుందనీ తెలిపారు.ఏజెంట్ల సమక్షంలో ఓట్ల లెక్కింపు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా పకడ్బందీగా పోలీసులను ఏర్పాటు చేయాలన్నారు. గుర్తింపు కార్డు ఉన్నవారిని మాత్రమే లోపలికి అనుమతించాలన్నారు. మొబైల్ ఫోన్లు లోపలికి అనుమతించడం జరగదనీ తెలిపారు. కౌంటింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కౌంటింగ్ హాల్లో టేబుల్స్, సీసీ కెమెరాలు, విద్యుత్, ఇంటర్నెట్, ఫ్యాన్స్ వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. కౌంటింగ్ సిబ్బందికి టి స్నాక్స్ భోజన సదుపాయాలు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, విజేందర్ రెడ్డి, డిఆర్ ఓ హరిప్రియ, ఏడు నియోజకవర్గాల ఏఆర్వోలు, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రాజేశ్వర్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మిలీనియం ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు



**తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి మే 27** ఆపదలో ఉన్నవారికి అపన్న హస్తం అందించడానికి కొంతమంది మిత్రులు కలిసి మిలీనియం ఫ్రెండ్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకున్నారు దాని ద్వారా గ్రామంలో ఎవరైనా ఆపదలో ఉంటే మేమున్నామంటూ ముందుకు వచ్చి వారికి తోసిన ఆర్థిక సహాయాన్ని వారందరూ కలిసి ప్రేమతో అందిస్తున్నారు అదే రేకొండ గ్రామంలో ఉన్న మిలీనియం యూత్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో అనారోగ్యంతో మరణించిన జున్నూరి శ్రీనివాస్ గౌడ్ ఆటో డ్రైవర్ కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగా లేనందున మిలీనియం ఫ్రెండ్స్ అసోసియేషన్ యూత్ సభ్యుల తరపున వారి కుటుంబ సభ్యులకు 8000/- నగదు ఆర్థిక సహాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో మిలీనియం ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు అధ్యక్షులు తిప్పారపు సురేష్ లంక సిరి శ్రీనివాస్ దుడ్డేల శ్రీనివాస్ గంద్రతి రాజు పరకాల రమేష్ పరుపాటి మహిపాల్ రెడ్డి పడాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# నకిలీ విత్తనాలపై రైతులు తగు జాగ్రత్తలు సుకోవాలి : ఎఈవో భరత్



**తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి, (మే 27):** వానాకాలం సీజన్ లో పండించే పంటల విషయంలో నకిలీ విత్తనాలపై రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వెల్టూర్ గ్రామ ఎయివో భరత్ రైతులకు సూచించారు.సోమవారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండల పరిధిలోని వెల్టూర్ గ్రామంలో రైతులతో మాట్లాడుతూ పండించే పంటలు పత్తి, మొక్కజొన్న పలు రకాల విత్తనాలపై రైతులు నకిలీ విత్తనాలు తీసుకోకుండా జాగ్రత్త పడాలని విత్తనాలు కొనే సమయంలో ఫర్టిలైజర్ దుకాణం యజమాని వద్ద రషీద్ తీసుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో రైతులు గుండేమోని లింగమయ్య యాదవ్, శ్రీశైలం, జంగిరెడ్డి, బంగారయ్య, గుద్దటి బాలరాజు , జంగయ్య, బుచ్చలు, కృష్ణయ్య, బాలస్వామి, సైదులు , లాలు, ఆలీ, వసంత, జయమ్మ, శేఖర్ రెడ్డి, సయ్యద్, శ్రీను , బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# విత్తన కొనుగోలులో జాగ్రత్తలు అవసరం

### - రామాయంపేట మండల వ్యవసాయ శాఖ అధికారి రాజు నారాయణ




తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి మే 27 :వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఈ వర్షాకాలంలో సమృద్ధిగా వర్షాలు పడే అవకాశం ఉన్నందున పంట విస్తీర్ణం పెరిగే అవకాశం ఉంది. రైతులు తమ పంట సాగు కోసం వివిధ రకాల విత్తనాలను కొనుగోలు చేసే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి రాజ్ నారాయణ తెలిపారు ఈ సందర్భంగా సోమవారం రామాయంపేట మండలం దంతేపల్లి, పర్వతాపూర్ గ్రామాల్లో పర్యటించి రైతులకు విత్తనం కొనుగోలు చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి వివరించారు రైతులు తప్పనిసరిగా లైసెన్సు కలిగిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని తప్పనిసరిగా విత్తనానికి సంబంధించిన బిల్లును తీసుకోవాలని, కొందరు దళారులు గ్రామాల్లో తిరుగుతూఎలాంటి ప్యాకింగ్ లేకుండా విడిగా విత్తనాలను అమ్మినట్లయితే అవి ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయరాదని అలాంటి వారి వివరాలను సంబంధిత వ్యవసాయ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణాధికారి సాయి కృష్ణతో పాటుగా రైతులు పాల్గొన్నారు.

## దోమ మండల్ గుండాల గ్రామంలో పల్లె ప్రగతి వనము పట్టించుకునే నాధుడు



**తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి28**

దోమ మండల్ గుండాల్లో పల్లె ప్రగతివనం పరిస్థితి సరైన పొజిషన్లో అధికారులు నిమ్మకు నీరు వెతినట్లు వివరిస్తున్నారు ఇష్టానుసారంగా బిల్లులు లేపుకుంటూ దోమ మండల గుండాలలో నీరు అందించకపోవడం ఎండిపోయే మండల అధికారులు ఇకనైనా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు ఇట్లు మీ తెలంగాణ కెరటం యజమాన్యం బోయిన్ చెన్నయ్య డిమాండ్...

## ప్రాణం తీసిన భూ వివాదం



**తెలంగాణ కెరటం నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి మే 27**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ చాంద్ కాన్ పల్లిలో.సోమవారం ఉదయం జరిగిన భూ వివాదం ఒకరు మృతి చెందారు. మృతుడి తండ్రి అంకం లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం సరిహద్దు భూమి గొడవ గ్రామానికి చెందిన బాబు గొండ మల్లయ్య మరో 12 మంది చెట్లను నరికివేసి ట్రాక్టర్లో తరలిస్తుండగా అడ్డుకున్నందుకు తన కుమారుడు అంకం అశోక్(40) అంకం రాములు పై చాకులు గొడ్డలితో దాడి చేయడంతో అక్కడికక్కడే మరణించాడు అన్నాడు.

## ఏసీబీ వలలో ఏవో వంశీకృష్ణ



**తెలంగాణ కెరటం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ( కౌటాల ) మే 27**

దహేగాం మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ ఫర్టిలైజర్ షాపు రెన్యువల్ లైసెన్స్ కోసం రూ.38 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. కొమరం భీం జిల్లా కాగజ్ నగర్ డివిజన్ దహేగాం మండల వ్యవసాయ అధికారిగా పనిచేస్తున్న వంశీకృష్ణ ఫర్టిలైజర్ షాప్ యజమాని శ్యామ్ రావు నుండి రెన్యువల్ లైసెన్స్ కోసం రూ.50 వేలు డిమాండ్ చేశారు. సోమవారం మధ్యాహ్నం శ్యామ్ రావు రూ.38 వేలు లంచం ఇస్తుండగా ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి ఆధ్వర్యంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు వలపన్ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. గతంలో చెన్నూర్ ఏరియాలో పనిచేసిన వంశీకృష్ణ అవినీతి ఆరోపణల కారణంగా సస్పెండ్ అయి కొన్నాళ్లకు విధుల్లో చేరారు. నిందితునిపై కేసు నమోదు చేసి కరీంనగర్ కోర్టుకు పంపుతున్నట్టు ఏసీబీ అధికారులు తెలిపారు.

## పోలింగ్ స్టేషన్లను సందర్శించిన పాలకుర్తి సిఐ



**తెలంగాణ కెరటం / ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి**

వరంగల్ ఖమ్మం నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల దృష్ట్యా పాలకుర్తి లోని జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్ పోలింగ్ స్టేషన్ల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు పోలింగ్ కేంద్రాలను సందర్శించి బందోబస్తును ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పాలకుర్తి సీఐ తో పాటు పాలకుర్తి ఎమ్మార్వో అదేవిధంగా పాలకుర్తి ఎస్ఐ ప్రసన్న కుమార్ పాల్గొన్నారు

## రైతులు విత్తనాల కొనుగోలులో జాగ్రత్తలు పాటించాలి

### - మండల వ్యవసాయ అధికారి టి.నాగేందర్ రెడ్డి



సిద్దిపేట జిల్లా మర్కుక్ రైతు వేదిక లో వ్యవసాయ రంగంలో పంటల సాగు విధానంలో పంట ఉత్పత్తులను అధికంగా సాధించాలంటే శ్రేష్టమైన విత్తనాన్ని ఎంచుకోవడం చాలా కీలకమని మర్కుక్ మండల వ్యవసాయ అధికారి టి నాగేందర్ రెడ్డి రైతులతో అన్నారు.విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోని యెడల పంట సాగులో విత్తనాలు మొలకెత్తకపోవడం,ఎక్కువగా తెగుళ్ళు, చీడపీడలు ఆశించడం వంటి సమస్యలను రైతులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు.మర్కుక్ రైతు వేదికలో రైతులకు వ్యవసాయం గురించి పలు జాగ్రత్తలు సూచించారు.రైతులతో మాట్లాడుతూ మంచి నాణ్యత,మొలకెత్తే శక్తి కలిగిన విత్తనాన్ని ఎంపిక చేసుకోవాలని,విత్తనాలను ఎంచుకొనే క్రమంలో కొన్ని జాగ్రత్తలు పాటించి అధీకృత విత్తన డీలర్ల వద్దనే కొనుగోలు చేసుకోవాలని,ఇలా కొనడం ద్వారా పంటనష్టం జరిగినపుడు రైతులు వ్యవసాయ ఉన్నత అధికారులను సంప్రదించి నష్టపరిహారం పొందవచ్చు అని అన్నారు.విత్తనాలు ఉన్న సంచులు సరైన సీలుతో ధృవీకరణ పత్రంతో ఉన్న వాటినే కొనుగోలు చేయాలని, విత్తన సంచులపై విత్తనరకం,ల్యాబ్ నంబర్, గడువు తేది తదితర వివరాలు సరిగా ఉన్నాయో లేవో చూసుకున్న తరువాత మాత్రమే కొనుగోలు చేసుకోవాలి అని రైతులకు సూచించారు.విత్తనాన్ని కొనుగోలు చేసిన తర్వాత అధీకృత డీలర్ నుండి బిల్లుపై (రశీదు) సంతకం తీసుకోవాలని,హైబ్రిడ్ విత్తనం కొనుగోలు చేసేటప్పుడు విత్తనరకం, భౌతిక స్వచ్ఛత,మొలకెత్తే స్వభావం, జన్యుపరమైన నాణ్యతను లేబుల్ మీద ఉన్నాయో లేదో గమనించి కొనుగోలు చేయాలి అని అన్నారు.పంటకు నష్టం జరిగితే రైతుకు రశీదే కీలక ఆధారం అని, కాబట్టి పంట కాలం పూర్తయ్యే వరకు కొనుగోలు చేసిన బిల్లును జాగ్రత్తగా భద్రపరచుకోవాలి.సీల్ తీసి ఉన్న విత్తన సంచులు, వగిలిన విత్తన ప్యాకెట్లు,మూతలు తీసిన డబ్బాల్లోని విత్తనాన్ని కొనుగోలు చేయరాదు అని,విత్తనాన్ని కొనుగోలు చేసే క్రమంలో విత్తన సంచి బరువు తక్కువగా అనిపిస్తే డీలర్ ముందు తూకం వేయించి తీసుకోవాలి అని అన్నారు.విత్తన మొలక, పూత దశలో పంటల ఎదుగుదల సరిగా లేకపోతే వెంటనే వ్యవసాయశాఖ అధికారులకు తెలియచేసి క్షేత్రానికి తీసుకవెళ్ళి చూపించాలి అని అన్నారు. విత్తనం ఎక్కడ తయారీ అయ్యిందో ఏ కంపెనీ వారు పంపిణీ చేసారో, విత్తనం అమ్మిన దుకాణదారుడి ద్వారా తెలుసుకోవాలి అని అన్నారు.వీటిలో ఏ విధమైన సంతృప్తి సమాధానం పొందలేని యెడల వ్యవసాయ శాఖ అధికారులకు వెంటనే ఫిర్యాదు చేసుకోవాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికార్లు రజినీకాంత్,విష్ణు వర్ధన్,భాను శ్రీ మరియు రైతులు పాల్గొన్నారు.

## మస్కట్ లో కృష్ణాజివాడి వాసి మృతి

**తెలంగాణ కెరటం 27 మే తాడ్వాయిజివెల్లారెడ్డి ప్రతినిధి**





తాడ్వాయి మండలం కృష్ణాజివాడి గ్రామ వ్యక్తి మస్కట్ దేశంలో ఒమాన్ లో, మృతి చెందాడు ,కృష్ణాజివాడి గ్రామంలో, తెనుగు ముదిరాజ్ ,దాసరి నరసింహులు ,అనే రైతు వయ స్సు, 41సం, అతని భార్య తెనుగు దాసరి పద్మ ,వీరికి ఇద్దరు సంతానం కూతురు,నందిని 13 సంవత్సరాలు, కొడుకు, నిఖిల్, 11 సంవత్సరాలు, మృత్యువు దాసరి నర్సింహులు,భార్య ఇద్దరు పిల్లలను పోషించడానికి గ్రామంలో కూలి లేబర్ పనిచేస్తూ జీవనం సాగిస్తుండగా ,నిరుపేదగా ఉన్న తాను ఉండడానికి ,ఉన్న చిన్న ఇల్లు కూలిపోవడంతో ,కిరాయికి ఉంటూ ,పిల్లలు తనభార్య పోషణ కొరకు ,అప్పు చేసుకుని మస్కట్ ఒమన్ దేశానికి , తన భర్త తెనుగు దాసరి నర్సింలు ఉపాధి కోసం ఈనెల 24/4/2824 , ఇంటి నుండి వెళ్ళాడని అతని భార్య ,దాసరి, పద్మ, మాట్లాడుతూ ,వివరాలు తెలియజేశారు, మస్కట్ ఉమెన్ దేశంలో కంపెనీలో ఆరు రోజులే పని చేశాడని , అటు తరువాత ఈనెల 14వ తేదీన గుబ్రా 18, వీధి ,పెట్రోల్ బంకు సమీపంలో ,యాక్సిడెంట్ అయ్యి చనిపోయినట్టు, తమకు సోషల్ మీడియా గ్రూప్ ద్వారా ,అనాధ శవంగా తెలిసిందని, బాధతో ఏడుస్తూ తెలియజేశారు, తన భర్త దాసరి నర్సింలు, చనిపోయి ఇప్పటికే 12 రోజులు అవుతున్నందున ,అక్కడ దేశం నుండి ఇండియాకు తన భర్త దాసరి నరసింహులు మృతదేహం తొందరగా పంపించాలని ,ప్రభుత్వానికి అధికారులకు వేడుకుంటున్నాను తెలియజేశారు , తన భర్త మృతదేహం పంపించడానికి ఖర్చుతో కూడుకున్న, పని అని అక్కడ దేశస్థులు తెలిసినవారు తెలియజేస్తున్నారని, అందుకోసం దయతలిచి పేదరికంతో ఉన్న మా కుటుంబానికి తమ వంతు ఆర్థిక సాయం గా,ఎవరైనా దాతలు, 9381875268, ఈ మొబైల్ నెంబర్ కు, ఫోన్ పే, గూగుల్ పే ,ద్వారా కానీ, తమ వంతు ,ఆర్థిక సహాయంగా, సహాయం చేయాలని, వేడుకుంటున్నానని తెలియజేశారు , అనంతరం ముదిరాజ్ కుల సంఘ పెద్దమనిషి ,మామిడిల్లా, పెద్ద నరసింహులు ,మాట్లాడుతూ , మృత్యువు తెనూగు, దాసరి నరసింహులు ,కుటుంబం అతి పేద కుటుంబమని , అతని చనిపోయి ఇప్పటికే 12 రోజుల తర్వాత తెలిసిందని , అతని మస్కట్ హెూమన్ దేశం నుండి, ఇండియాకు ,మృత్య దేహం రావాలంటే, ఇంకా నాలుగైదు రోజులు సమయం పట్టవచ్చు అని ,అప్పటివరకు అతని భార్య పిల్లలు , బాధతో,ఏడుపుతో, మనోధైర్యం కోల్పోతూ, తిండి తినక ,సరిగ్గా నిద్ర లేక అనారోగ్యంతో ,ఉండడం తో, తీవ్రమైన బాధ కలిగిస్తుందని, దయ తలచి ,అక్కడ దేశం ప్రభుత్వం మరియు ఇండియా ప్రభుత్వం అధికారులు , మృత్యదేహాన్ని తొందరగా వంపించాలని పాదయంవడుతూ వేడుకుంటున్నామని తెలియజేశారు , దాసరి ముదిరాజ్ నర్సింలు మరణ వార్త చేదు విషయాన్ని, తెలుసుకున్న, గ్రామంలో ఉన్న గ్రామ ప్రజలు ,మరియు గల్లి వాసులు, బంధువుల తో , గ్రామంలో విషాదఛాయలు అల్లుకున్నాయి.

## పకడ్బందీగా కౌంటింగ్ ప్రక్రియను చేపట్టాలి

### - కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్

**తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మే 27):**



సోమవారం ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రధాన ఎన్నికల అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులతో కౌంటింగ్ కసరత్తు కోసం జరుగుతున్న ఏర్పాట్లను సమీక్షించారు.

నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్, అదనపు కలెక్టర్, కుమార్ దీపక్, పాల్గొన్నారు.ఢిల్లీ లోని కేంద్ర ఎన్నికల ప్రధాన కార్యాలయం నుండి అన్ని రాష్ట్రాల రిటర్నింగ్ ఆఫీసర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ జూన్ 4న జరగబోయే ఎన్నికల లెక్కింపు కార్యక్రమాన్ని అత్యంత పగడ్బందీగా నిర్వహించాలని రిటర్నింగ్ ఆఫీసర్లను ఆదేశించారు. కౌంటింగ్లో ప్రతి అంశంలోనూ నిబంధనలను నిశితంగా పాటించాలని, కౌంటింగ్ హాల్లలో అన్ని చర్యలలో పారదర్శకంగా ఉండాలని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఆర్ఓలను ఆదేశించారు. కౌంటింగ్ ప్రక్రియ సమయంలో ఏర్పడే ఏవైనా సమస్యలను నిర్వహించడంలో జాగ్రత్త వహించలాన్నారు. కౌంటింగ్ కోసం తగినంత సంఖ్యలో కౌంటింగ్ టేబుల్స్ ఏర్పాటు చేయాలని, రౌండ్ల వారీగా ప్రకటనలు చేయాలని రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ హాల్లోకి వీడియో కెమెరాలు, సెల్ఫోన్లు తీసుకురావడం నిషేధం. కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రత కల్పించాలి. స్ట్రాంగ్రూమ్ల నుంచి ఈవీఎం ల ను తీసుకొచ్చే సమయంలో ఏదైనా అలసత్వం ఎలాంటి లొసుగులు లేదా ప్రోటోకాల్ ఉల్లంఘన జరగ రాదని ఆయన చెప్పారు. వివి ప్యాడ్ స్లిప్‌లను జాగ్రత్తగా నిర్వహించాలని మరియు భవిష్యత్తులో ధృవీకరణ/ వ్యాజ్యం ఏదైనా ఉంటే వాటిని లెక్కించిన తర్వాత వాటిని నియమించబడిన సీల్డ్ కవర్లో ఉంచాలని సిఇసి/ఆర్ఓ లను ఆదేశించారు.

## ఆయా గ్రామాలల్లో పాఠశాలలు తనిఖీ చేసిన -జిల్లా విద్యాశాఖాధికారి ఈ శ్రీనివాస్ రెడ్డి





**దుబ్బాక:మే27,(తెలంగాణ కెరటం)**

జిల్లా విద్యాశాఖాధికారి ఈ శ్రీనివాస్ రెడ్డి సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల పరిధిలో సోమవారం రోజున వివిధ పాఠశాలలు ధర్మాజీపేట, ఆకారం గ్రామాలకు విచ్చేసి యూనిఫామ్ స్టిచ్చింగ్ చేసే సెంటర్ల వద్దకు వెళ్లి యూనిఫాములను తనిఖీ చేసి వారికి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. తదుపరి ఏఏపిసి వర్క్స్ జరుగుచున్న ఈ క్రింది పాఠశాలలో మైనర్ రిపేర్స్, టాయిలెట్ రిపైర్స్, నూతన టాయిలెట్స్ , డ్రింకింగ్ వాటర్ తదితర పనుల పురోగతిని పరిశీలించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధర్మాజీపేట, ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లచ్చపేట, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల దుబ్బాక, ప్రాథమిక పాఠశాల హరిజనవాడ ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల రామక్కపేట మరియు ప్రాథమిక పాఠశాల శిలాజి నగర్ మరియు గర్ల్స్ ప్రైమరీ స్కూల్ దుబ్బాక పాఠశాలను తనిఖీ చేసి , తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈలు మరియు ఏఏపిసి కమిటీ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిఆర్పి నవీన్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం చేయాలి

### -జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు

**తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 27:**





పూర్తికావచ్చిందని ఇంకా 40 కేంద్రాలలో మాత్రమే ధాన్యం మిగిలి ఉందని జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు అన్నారు. సోమవారం కామారెడ్డి లోని గురు రాఘవేంద్ర రైస్ మిల్, మాచారెడ్డి మండలంలోని భావానిపేట లో శైవి రైస్ మిల్, లక్ష్మి గణపతి ఆగ్రో రైస్ మిల్, భూలక్ష్మి రైస్ మిల్, బిక్నూర్ లోని సప్తగిరి రైస్ మిల్లులను పౌర సరఫరాల ఇంచార్జ్ జిల్లా మేనేజర్ నిత్యానందం, డిప్యూటీ తహసీల్దార్లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి రోజు క్షేత్ర స్థాయిలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పర్యవేక్షిస్తూ ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లను, రైస్ మిల్లర్లను, కేంద్రాల నిర్వాహకులకు ఎప్పటికపుడు తగు ఆదేశాలిస్తూ మానిటరింగ్ చేస్తున్నామన్నారు. కొనుగోలు కేంద్రాలలో లోడింగ్ తో పాటు రైస్ మిల్లులలో అన్ లోడింగ్ వేగవంతంగా జరుగుతున్నదని వారు తెలిపారు. సోమవారం 104 లారీలు సమకూర్చి 2,494 మెట్రిక్ టన్నుల ధాన్యం తరలించామన్నారు. 310 కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 3 లక్షల 4 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాలో 603 కోట్లు జమచేశామన్నారు.

## బీసీజీ టీకా పై ఒకరోజు శిక్షణ






**తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి మే 27:**

జిల్లా జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పెద్దలకు టిబి వ్యాక్సినేషన్ కార్యక్రమ నిర్వహణపై జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులకు పర్యవేక్షణ అధికారులకు ఆశ నోడల్ పర్సన్ లకు టిబి నోడల్ పర్సన్ లకు ఎం ఎల్ హెచ్ పి లకు ఏర్పాటు చేసిన ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలోని పెద్దలకు ఉచితంగా బి సి జి వ్యాక్సినేషన్ కు వీలుగా అవసరమైన కార్యాచరణ చురుగ్గా సాగుతుందని ఇప్పటికే వివిధ స్థాయిలలోని శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాము.ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు,వెల్నెస్ కేంద్రాలు ,వ్యాక్సినేషన్ కేంద్రాలలో వ్యాక్సిన్ ఇచ్చేలా ఏర్పాట్లుచేస్తున్నామన్నారు.ఒక కుటుంబంలో 18 సంవత్సరముల వయసు దాటిన వారిని 60 సంవత్సరముల వయసు పైబడిన వారిని పొగ త్రాగే వారు , మధుమేహ వ్యాధితో బాధపడే వారిని గుర్తించనున్నారు .తక్కువ బరువు ఉన్నవారు,ఐదేళ్లలో క్షయ ఔషధాలు వాడిన వారిని ,క్షయరోగితో సన్నిహితంగా మెలిగిన వారిని గుర్తించనున్నారు .ఇలాంటి వారికి బీసీజీ టీకాను అందించాలని వైద్యశాఖ నిర్ణయించినది. ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ స్నేహ శుక్ల డబ్ల్యూహెచ్వో కన్సల్టెంట్, డాక్టర్ భాను స్టేట్ టిబి కోఆర్డినేటర్ ,డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఎస్ ఎం ఓ, డాక్టర్ విజయనిర్మల డిప్యూటీ డి ఎం హెచ్ ఓ నర్సాపూర్ ,డాక్టర్ అనిలా డిప్యూటీ డిఎంహెచ్వో మెదక్ ,డాక్టర్ అరుణ శ్రీ డిప్యూటీ డిఎంహెచ్వో తూప్రాన్ డాక్టర్ మాధురి జిల్లా ఎమినైజేషన్ అధికారిని, డాక్టర్ నవీన్ కుమార్ ప్రోగ్రాం ఆఫీసర్ ఫర్ టి బి, శ్రీనివాస్ డిప్యూటీ డెమో ,రమ హెల్త్ ఎడ్యుకేటర్ సునీల్ వివిధ పి హెచ్ సి వైద్య అధికారులు సూపర్వైజర్ లా స్టాప్ ఎం ఎల్ హెచ్ పి లు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధి పై యువత ముందుచూపుతో నడవాలి

### - పెబ్బేర్లో హెూటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**తెలంగాణ కెరటంవనపర్తి జిల్లా ప్రతినిధి...**





యువత ప్రభుత్వ ఉద్యోగాల నియామకాల కోసం ప్రయత్నం చేస్తూనే వారి సొంత కాలపై నిలబడేందుకు కావలసిన ఉపాధి మార్గాలను ఎంచుకొని భవిష్యత్తులో రాణించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘం రెడ్డి పేర్కొన్నారుచిన్నంబావి మండలం కొప్పునూరు గ్రామానికి చెందిన ఉప్పల ప్రవీణ్ కుమార్ రెడ్డి పెబ్బేరు పట్టణంలో ఏర్పాటు చేసుకున్న బావార్చి హెూటల్ ను ఆయన సోమవారం ప్రారంభించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువకులు ఉద్యోగ లను పొందేందుకు ప్రయత్నాలు చేస్తూనే స్వయం ఉపాధిపై దృష్టి సారించి ఇలాంటి ఉపాధి మార్గాలను ఎన్నుకొని భవిష్యత్తులో రాణించాలని ఆయన పేర్కొన్నారుబిలికార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు అశ్విని సత్యనారాయణ, అక్కమ్మ, భాను ప్రకాష్ రెడ్డి, సురేందర్ గౌడ్, గుమ్మడం వెంకట్రాంరెడ్డి, శ్రీరంగాపురం మండ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నా

## ఉచిత వైద్య శిబిరం లో పాల్గొన్న డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్ర శేఖర్ రెడ్డి





**తెలంగాణ కెరటం నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి మే 27**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం నగల్ గిద్ద మండలం లోని కరసగుత్తి గ్రామంలో శ్రీ మహా లక్ష్మి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరైన డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి అనంతరం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అందరూ ఆరోగ్యం పై ప్రత్యక దృష్టి పెట్టుకోవాలని.ఎండలు చాలా ఉన్నాయని పనులకు వెళ్లే వాళ్ళు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ఉచిత ఆరోగ్య శిబిరాన్ని గ్రామంలో నిర్వహించినందుకు హాస్పిటల్ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంగన్న , కరముంగి మాజీ సర్పంచ్ గుండెరావు పాటిల్ ,గౌడగన్ మాజీ సర్పంచ్ అనిల్ పాటిల్ , పిఎసిఎస్ ఛైర్మెన్ అంజి రెడ్డి , నాయకులు సచిన్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు

## మృతి చెందిన వ్యక్తుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి



**తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (మే 27):** నాగర్ కర్నూలు జిల్లాలో ఆదివారం కురిసిన గాలివాన బీభత్సవానికి జిల్లాలో తూడుకుర్తి మండలలో కోళ్ల షెడ్డు ప్రహరి గోడ కూలి నలుగురు వ్యక్తులు మృతి చెందగా పలువురు గాయపడ్డారు. పిడుగు పాటుకు తెలకపల్లి మండల కేంద్రానికి చెందిన బాలుడు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి సోమవారం మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు

## పెద్దమ్మ తల్లి పట్నాలు బోనాలకు హాజరైన మాజీ మంత్రి కొప్పుల



**తెలంగాణ కెరటం మే 27 దర్మపురి నియ్యోజక వర్గ ప్రథినిది** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో ముదిరాజ్ కులస్తుల ఇలవేల్పు పెద్దమ్మ తల్లి పట్నాలు బోనాల పండుగకు మాజీ మంత్రి పెద్దపల్లి పార్లమెంట్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ హాజరు కాగా పెద్ద ఎత్తున డప్పు చప్పులతో స్వాగతం తెలిపారు. అనంతరం పెద్దమ్మ తల్లి కి మొక్కులు చెల్లించుకుని, రానున్న రోజుల్లో వర్షాలు పడి పాడిపంటలు బాగుండాలని, అలాగే ధర్మపురి నియోజకవర్గ ప్రజలు పెద్దపెల్లి పార్లమెంట్ ప్రజలు రాష్ట్రం లోని ప్రజలు శుఖ సంతోషాలతో ఉండాలని అమ్మ వారిని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టి నాయకులు కార్యకర్తలు ముద్దిరాజ్ కులస్తులు పాల్గోన్నారు

## మృతుడి కుటుంబాన్ని పరమర్శించినా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



తెలంగాణ కెరటం మే 27

**దర్మపురి నియ్యోజక వర్గ ప్రథినిది** జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రానికి చెందినా బోనగిరి వెంకటేష్ తండ్రి రాజయ్య ఆదివారం అనరోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను పరమర్శించి తన ప్రగాడ సానుబూతి తెలిపినా మాజీ మంత్రి పెద్దపెల్లి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టి అభ్యార్థి కొప్పుల ఈశ్వర్ ఈ పరమర్శలో మండల బిఆర్ఎస్ పార్టి నాయకులు కార్యకర్తలు ఉన్నారు

## రైతులకు సరిపడా జీలుగ విత్తనాలు పంపిణిజడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్



**తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి మే 27**

చిగురుమామిడి మండలంలో రైతులందరికి సరిపడా జీలుగ విత్తనాలు అందుబాటులో ఉంటాయని జెడ్పి ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ తెలిపారు. చిగురుమామిడి మండల కేంద్రంలో పత్రికా సమావేశంలో స్థానిక జడ్పీటీసీ సభ్యులు మాట్లాడుతూ రైతులకు జీలుగ విత్తనాల కొరత ఉందని వార్తలు వస్తున్న సందర్భంగా, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి రంజిత్ రెడ్డితో ఆయన మాట్లాడారు. మండలంలో ఇప్పటికీ 80 క్వింటాళ్ల జీలుగు విత్తనాలు సరఫరా అయ్యాయని, రెండు రోజుల్లో మరో 50 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు వస్తాయని అన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతులందరికీ సరిపడా విత్తనాలను వ్యవసాయ అధికారులు సబ్సిడీ మీద పంపిణి చేస్తారన్నారు. అంతేగాక వ్యవసాయ అధికారులు పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు శిక్షణ కార్యక్రమంలో ఉన్నారని, త్వరలోనే మండలంలోని అన్ని క్లస్టర్లలో ఈ ఖరీఫ్ సీజన్ కి సంబంధించి రైతులకు అవగాహన సదస్సులు కూడా ఏర్పాటు చేస్తారన్నారు.

## స్ట్రాంగ్ రూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 27:** సంగారెడ్డిలోని గీతం యూనివర్సిటీ లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూముల్లో భద్రపరచిన కామారెడ్డి, ఎలారెడ్డి,జుక్కల్, బాన్సువాడ అసెంబ్లీ సెగ్మెంట్ లకు సంబందించిన గదులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సోమవారం నాడు పరిశిలించారు. సిసి కెమెరా నిఘాలో, మూడంచెల భద్రత మధ్య సెగ్మెంట్ వారీగా ఈవీఎం లను స్ట్రాంగ్ రూమ్ లలో సీల్ వేసి పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. ఇట్టి స్ట్రాంగ్ రూంలను సీఆర్పీఎఫ్, పొలిసు సిబ్బంది 24 గంటలు పర్యవేక్షణ చేస్తున్నారు. జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం లోని కామారెడ్డి,యెల్లారెడ్డి,జుక్కల్, బాన్సువాడ, జహీరాబాద్,నారాయణఖేడ్, అందోల్ అసెంబ్లీ సెగ్మెంట్ లకు సంబంధించి జూన్ 4 న గీతం యూనివర్సిటీ లో ఓట్ల లెక్కింపు జరగనున్న విషయం విదితమే. ఈ సందర్భంగా ఓట్ల లెక్కింపు సంసిద్ధతకు చేస్తున్న ఏర్పాట్లు, తీసుకుంటున్న ముందస్తు చర్యలపై న్యూఢిల్లీ నుండి కేంద్ర ఎన్నికల ప్రధానాధికారి రాజీవ్ కుమార్ జిల్లా కలెక్టర్లు, పొలిసు కమీషనర్లు, ఎస్పీ లతో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంగారెడ్డి నుండి ఆ జిల్లా కలెక్టర్, వల్లూరు క్రాంతి తో కలిసి పాల్గొన్నారు. అనంతరం గీతం యూనివర్సిటీ లో కామారెడ్డి జిల్లాకు సంబందించిన అసెంబ్లీ సెగ్మెంట్ స్ట్రాంగ్ రూమ్ లను కలెక్టర్ పరిశీలించి విజిటింగ్ రిజిస్టర్ లో సంతకం చేశారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద నిరంతరం కొనసాగుతున్న భద్రతాచర్యలను అక్కడ ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా పరిశీలించారు.

## లచ్చపేటలోని చర్మ వ్యాధి డాక్టర్ పైన చర్యలు తీసుకోవాలి

### -బాధితునికి న్యాయం చెయాలి

### -సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భాస్కర్

**దుబ్బాక:మే27,(తెలంగాణ కెరటం)**




సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలో ని లచ్చపేట వార్డులో గల తుల్జా భవాని ఆర్ఎంపి దావఖాన పైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం రోజున విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.భాస్కర్ మాట్లాడుతూ, హాస్పిటల్లో వైద్యం చేస్తున్న అరుణ్ అనే డాక్టర్ ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా గత కొంతకాలంగా చికిత్సలయం నడుపుతున్నాడని విమర్శించారు. ఈ వారం రోజుల కాలంలో దుబ్బాక మండల కేంద్రానికి చెందిన స్వర్ణకారునికి అనారోగ్య సమస్యతో డాక్టర్ దగ్గరకు వెళితే అతను ఇచ్చిన మందుల వలన ఆరోగ్యం వికటించి అనారోగ్యానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ ఇచ్చిన మందులను ల్యాబ్ కు పంపించి పరిశోధన చేయాలని డిమాండ్ చేశారు. అనుమతులు లేని ఆసుపత్రులను జిల్లా ఉన్నత వైద్యాధికారులు వెంటనే మూసివేయాలని అలాంటి అనుమతులు లేని డాక్టర్లపైన చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. అనారోగ్యానికి గురైన స్వర్ణకారునికి ఆరోగ్యం సంపూర్ణంగా బాగుపడే వరకు వైద్యం అందించిన వైద్యుడు అరుణ సంపూర్ణ బాధ్యత వహించాలని భాస్కర్ డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా జిల్లా వైద్యాధికారులు ఎప్పటికప్పుడు హాస్పిటల్స్ లను తనిఖీలు నిర్వహిస్తూ అనుమతి లేని హాస్పిటల్స్ పైన చర్యలు తీసుకొని మెడికల్ షాప్ ల పైన కూడా తనిఖీలు నిర్వహిస్తూ తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా జిల్లా అధికారులు దృష్టి సాధించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకండా అధికారులు ప్రభుత్వం సంపూర్ణ బాధ్యత తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ వైద్యాన్ని బలోపేతం చేసి సిబ్బందిని ,మందులను నిరంతరంగా అందుబాటులో ఉంచే విధంగా ప్రభుత్వము తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ దుబ్బాక టౌన్ కన్వీనర్ కొంపల్లి భాస్కర్ ,పార్టీ నాయకులు బత్తుల రాజు ,మెరుగు రాజు, లక్ష్మినరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుదారులు వచ్చిన దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

### ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ డాక్టర్.మహేందర్



**తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి మే 27:** మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారంపరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. ఈ కార్యక్రమంలో తూప్రాన్ పట్టణానికి చెందిన మహాల్దార్ గాయత్రి తనకు తేదీ:02.09.2022 నాడు రెండవ విడతలో తూప్రాన్ మున్సిపాలిటీ పరిదిలోని సర్వే నెంబర్ 325 నందు ఫ్లాట్ నెంబర్ జి1 బ్లాక్ నెంబర్ 47 లో డబుల్ బెడ్ రూమ్ మంజూరి అయ్యిందని కాని అట్టి ఫ్లాట్ లో వేరే వాళ్ళు ఉన్నారని మాకు అలాట్ అయిన ఫ్లాట్ ని ఖాళీ చేసి ఇవ్వమని అడిగితే తన పై దౌర్జన్యం చేస్తున్నారని కావున పైన తెలిపిన వారిపై చట్టపరమైన చర్య తీసుకుని తనకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేయగా చట్టప్రకారం ఫిర్యాదికి తగిన న్యాయం చేయమని తూప్రాన్ ఎస్.ఐ గారికి సూచనలు చేయటం జరిగింది. అలాగే హవేలి ఘనపూర్ గ్రామానికి చెందిన కమ్మరి నిర్మల తన భర్త తేదీ:03.01.2024 నాడు రోడ్డు ప్రమాదంలో మరణించినాడని తన భర్త మృతికి కారణం అయిన వారిపై చర్య తీసుకుని తనకు ఇన్స్యూరెన్స్ ఇప్పించగలరని ఫిర్యాదు చేయగా చట్టప్రకారం ఫిర్యాదికి తగిన న్యాయం చేయమని మెదక్ పట్టణ ఎస్.హెచ్.ఓ గారికి సూచనలు చేయటం జరిగింది.

## గుట్టలను చెరువులను అక్రమంగా తవ్వేస్తున్నారు

### - అక్రమార్కులకు ఇష్టారాజ్యం

### - విచ్చలవిడిగా మట్టి తరలిస్తున్న పట్టించుకోని అధికార యంత్రాంగం

**తెలంగాణ కెరటం హుస్నాబాద్ ప్రతినిధి మే 27**



అనుమతులు లేవు అడిగే నాథుడు లేడు ఇంకేముంది గుట్టలను చెరువులను అక్రమార్కులు తవ్విస్తున్నారు లక్షల విలువచేసే మట్టిని దోచుకెళ్తున్నారు అలా అక్రమార్కులకు మట్టి వ్యాపారం గత కొద్ది రోజులుగా కాసుల వర్షం కురిపిస్తుండగా ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతుంది హుస్నాబాద్ ప్రాంతంలో ఈ వ్యాపారం అక్రమంగా కొనసాగుతుంది హుస్నాబాద్ పరిసర ప్రాంతాలైన పోతారం మరియు జిల్లలగడ్డ , మిర్జాపూర్ గుట్టలలో అక్రమంగా జెసిబి ల సహాయంతో రాత్రి వేళలో మట్టిని వేరే ప్రాంతాలకు తరలిస్తున్నారు. అదేవిధంగా హుస్నాబాద్ మండలంలోని గాంధీనగర్ తోటపల్లి శివారు ప్రాంతంలో మరియు ఎల్లమ్మ చెరువు లో మట్టిని ట్రాక్టర్ల ద్వారా వేరే ప్రాంతానికి తరలిస్తూ కాసుల వర్షం కురిపించుకుంటున్నారు పట్టణానికి చెందిన దాదాపుగా 100 ట్రాక్టర్ల ద్వారా లక్షల విలువ చేసే అక్రమ మట్టి మరియు చెరువుల ద్వారా తవ్విన నల్ల మట్టి వివిధ ప్రాంతాలకు తరలిస్తూ ప్రకృతికి విఘాతం కలిగిస్తున్నారు. శివారు ప్రాంతంలో మట్టి గుట్టలు చాలా ఉండడంతో చోటామోటా నాయకులు వారి అండదండలతో దందా అక్రమంగా సాగుతుంది ప్రభుత్వ సంపదను కొల్లగొడుతున్న నియంత్రించే నాధుడే కరువయ్యాడు

**అనుమతులు లేకుండానే అక్రమ తవ్వకాలు**

మట్టి వ్యాపారం నిర్వహిస్తున్న అక్రమార్కులకు ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే అక్రమంగా ఈ దందాను సాగిస్తున్నారు హుస్నాబాద్ పట్టణంలో పందిళ్ళ పొట్లపల్లి మడద నాగారం పోతారం జిల్లాల గడ్డ మిర్జాపూర్ గ్రామాలతో పాటు మరికొన్ని గ్రామాలలో మట్టి గుట్టలను విచ్చలవిడిగా తవ్వకాలు చేపడుతున్న అధికార యంత్రాంగం పట్టించుకోవడంలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి నిబంధన ప్రకారం గుట్ట తవ్వకాలకు మైనింగ్ మరియు రెవెన్యూ శాఖల అనుమతులు కచ్చితంగా తీసుకోవాల్సి ఉంటుంది ఇచ్చిన అనుమతి పేరుకు మాత్రమే ఉండడంతో ఇక్కడ ఈ నిబంధనలు ఏవి అమలు కాకపోగా అక్రమార్కులకు ఇష్టారాజ్యంగా ఎవరికీ ఎప్పుడు మట్టి అవసరం వచ్చిన ఇష్టానుసారంగా తవ్వకాలు జరుపుతూ పెద్ద ఎత్తున ప్రకృతి సంపదను కొల్లగొడుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఎక్కువవుతున్నాయి ఈ అక్రమ తరలింపుకు అడ్డుకట్ట వేసి ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉందని ఇక్కడ ప్రజలు మరియు కోరుతున్నారు.

## విశ్వకర్మ లెజెండరీ అవార్డు ను స్వీకరించిన నారోజు శంకరాచారి



**తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం మే 27 :** బెజ్జంకి మండల కేంద్రం లోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా కొనసాగుతున్న, గుగ్గిళ్ళ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు, సివిల్స్ మార్గ నిర్దేశకులు, నా గమ్యం ఐఏఎస్ పుస్తక రచయిత అయిన నారోజు శంకరాచారి కి, విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ వారు ఆయా రంగాలలో విశేష కృషి చేసిన వారిని గుర్తించి, అందజేసే విశ్వకర్మ లెజెండరీ అవార్డును ఆదివారం రాత్రి సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ లో అందజేశారు. శంకరాచారి ప్రభుత్వ ఉపాధ్యాయుడు గా కొనసాగుతూనే, వేలాది మంది విద్యార్థులకు సివిల్ సర్వీసెస్ పై అవగాహన తరగతులతో పాటు శిక్షణను నిర్వహిస్తూ, సోషల్ మీడియా లోను పాఠాలను భోదిస్తున్నారు. సామజిక సేవా కార్యక్రమాలు, గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులను సివిల్స్ వైపు ప్రోత్సహిస్తున్నారు. విద్యార్థులకు, యువకులకు దిశా నిర్దేశం చేస్తున్న శంకరాచారి కి అవార్డ్ రావడం పట్ల గుగ్గిళ్ల గ్రామం మరియు బెజ్జంకి మండలం లోని పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## మృతుల కుటుంబాలకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందిస్తాం

### -కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి



**తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి( మే 27):** నాగర్ కర్నూల్ జిల్లాలో తూ డుకుర్తి మండలం, తెలకపల్లి మండలంలో ఆదివారం కురుస్తున్న భారీ వర్షం ఈదురు గాలులకు కోళ్ల ఫారం ప్రహరీ గోడ కూలి నలుగురు, పిడుగుపాటుకు ఒకరు, భారీ వృక్షం కూలి ఇద్దరు మృతి చెందారని నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి తెలిపారు. సోమవారం నాగర్ కర్నూలు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి తో కలిసి మృతుల కుటుంబాలను పరామర్శించి గాయాలతో ఆసుపత్రిలో చేరిన వారిని పరామర్శించడం జరిగిందని, అనంతరం జిల్లా కలెక్టర్ తో ముఖ్యమంత్రితో మాట్లాడడం జరిగిందని ,త్వరలో మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆర్థిక సాయం అందుతుందని తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా రామాయంపేట** మండలం రాయలపూర్ గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాన్యం కొనుగోలు కేంద్రాలలో నిల్వ ఉన్న ధాన్యమును లారీల ద్వారా రైస్ మిల్లులకు వెంటనే చేరవేయాలని అధికారులకు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేశామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 2 లక్షల 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి పూర్తి స్థాయిలో రికార్డును సాధించామని ఆయన వెల్లడించారు. రాయాలపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మండల పరిధిలోని దామరచెరువు గ్రామంలో అమ్మ ఆదర్శ పాఠశాల కిందపనులు త్వరలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట మండలం తహసిల్దార్ రజనీకుమారి,మండల వ్యవసాయ అధికారి రాజ్ నారాయణ,మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కుప్పను ఢీకొని యువ మెకానిక్ మృతి



**తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి మే 27,** సిద్దిపేట జిల్లా టూ వీలర్ మెకానిక్స్ అసోసియేషన్ మర్కుక్ మండల అసోసియేషన్ పరిధిలో గల ఎర్రవల్లి గ్రామంలో ఉన్నటువంటి బైక్ మెకానిక్ షాప్ నవీన్ స్వగ్రామము యూసుఫ్ ఖాన్ పల్లి శనివారం రోజు రాత్రి షాప్ బంద్ చేసుకొని,ఇంటికి బైక్ పై వెళ్తుండగా మార్గమధ్యలో వడ్ల కుప్పను ఢీకొని తలకు బలమైన గాయం అవ్వడంతో గాంధీ ఆసుపత్రిలో చేర్చగా,చికిత్స పొందుతూ ఆదివారం రోజు సాయంత్రం మరణించాడు.విషయం తెలుసుకున్న మండల మెకానిక్ సభ్యులు నవీన్ కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎంతో భవిష్యత్తు గల యువకుడు కుటుంబానికి అండదండగా ఉండవలసిన వాడు,బాధ్యతలు కలిగిన వాడు,వివాహమై ఒక కుమారుడు,ఒక కూతురు కూడా ఉన్నారు.ఈ సంఘటన నవీన్ అకాల మరణం చాలా బాధాకరమైన విషయం ఇలాంటి దుర్ఘటనలు పునరుత్వం కాకుండా ఉండాలని భగవంతుని కోరుకుంటూ తన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని,ప్రభుత్వం నవీన్ కుటుంబానికి అండగా ఉండాలని కోరారు.

## పాడి రైతులకు అవగాహన సదస్సు



**తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం మే 27 :** మండలం లోని గుగ్గిళ్ల గ్రామంలో సోమవారం రోజున, కరీంనగర్ మిల్క్ డైరీ ఆధ్వర్యంలో పాడి రైతులకు పశు పోషణ, మెరుగైన పాల ఉత్పత్తి కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు, అందించవలసిన ఆహారం, శుభ్రత తదితర అంశాల పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ జయాకర్ పాడి రైతులకు పశువుల పోషణ, నాణ్యమైన పాల ఉత్పత్తి కోసం ఇచ్చే ఆహారం, పశువుల ఆరోగ్యం కోసం తీసుకోవలసిన జాగ్రత్తలతో పాటు, మిల్క్ డైరీ తరుపున కల్పిస్తున్న సదుపాయాలు భీమా, బోనస్ తదితర అంశాల పై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మిల్క్ డైరీ అధ్యక్షులు చాడ రాంధర్మారెడ్డి, రూట్ సూపర్ వైజర్ ధనుర్భాను, పశు ఆరోగ్య మిత్ర రాజు, దూశెట్టి మహేందర్ రెడ్డి, మిల్క్ డైరీ డైరెక్టర్ లు, పాడి రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.


## బాల్యమిత్రుల సేవా దృక్పథం

### - 30వ సంవత్సరాల వేడుకల సందర్భంగా రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణ



**తెలంగాణ కెరటం హుస్నాబాద్ ప్రతినిధి మే 27:** 1993-94 పదవతరగతి పూర్వ విద్యార్థిని, విద్యార్థుల 30 వ సంవత్సరాల వేడుకల సందర్భంగా సోమవారం రోజు మిత్రుల ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది. మిత్రులు మాట్లాడుతూ మన 1993-94 తరపున సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ముఖ్యంగా అంధులకు, వికలాంగులకు, వృద్ధులకు సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్రులు వరయోగుల మురళీధర్ స్వామి,మహమ్మద్ ఖుద్రత్ అలీ, మేకల ఎల్లయ్య, అక్కు పూర్ణచందర్, బోయిని సమ్మరాజు, చెప్యాల వెంకటేష్ గౌడ్,కాసనగొట్టు శ్రీనివాస్,గడిపె రాజు ఉన్నారు.

## దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే



**తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి మే 27:** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో గల దుర్గామాత ఆలయంలో కల్హేర్ జెడ్పిటిసి నరసింహారెడ్డి నిర్వహించిన పూజా కార్యక్రమం మరియు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అన్నప్రసాదలు స్వీకరించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల జెడ్పిటిసి నరసింహారెడ్డి. జిల్లా కోఆప్షన్ సభ్యులు డాక్టర్ అలీ,మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, పిఎసిఎస్ చైర్మన్ కృష్ణ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు రాములు, విజయేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# వర్షాకాలం సమీపించిన నేపథ్యంలో గ్రామాల్లో పారిశుద్యంపై దృష్టి సారించాలి

### -జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి...** సోమవారం కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్లో ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఏపీఓలతో నిర్వహించిన సమీక్షా సమావేశానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు సంబంధించి లేబర్ టర్న్ అవుట్ పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అధికారులు ఉదయం 8 గంటలలోపు క్షేత్ర స్థాయికి వెళ్లి పనులను పరిశీలన చేయాలని ఆదేశించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ సిబ్బంది అందరూ సమన్వయం తో పని చేయాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న నరేగా పనులతో పాటు, అసంపూర్తిగా ఉన్న గ్రామ పంచాయతీ భవనాలకు సంబంధించి జాబితా తయారు చేసి డీఆర్డీఓ కు సమర్పించాలని సూచించారు. ప్రతి ఎంపీడీఓల, ఎంపీఓలు వారంలో ఐదు గ్రామ పంచాయతీలను సందర్శించి అక్కడ అన్ని రకాల రికార్డులు సరిగా ఉన్నాయో లేదో పరిశీలన చేయాలని సూచించారు. అనంతరం ఇన్స్పెక్షన్ రిపోర్ట్ సమర్పించాలని తెలిపారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే నిర్మాణం పూర్తి అయిన సెగ్రిగేషన్ షెడ్ లను ఉపయోగంలోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి వనాల్లో పరిశుభ్రత ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి యావరేజ్ వేజ్ రేట్, లేబర్ టర్న్ అవుట్ పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. సమావేశంలో ఇంచార్జి డిఆర్డిఓ నాగేంద్రం, జడ్పీ సీఈఓ యాదయ్య, డిప్యూటీ సీఈఓ రామ మహేశ్వర్, ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఏపీఓలు హాజరయ్యారు.

# వారంలో పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు పూర్తి చేస్తాం

- 188 కొనుగోలు కేంద్రాల ధాన్యం పూర్తి - తడిచిన ధాన్యాన్ని లోకల్ మిల్స్ ద్వారా
- కొనుగోలు చేసి -రైతులకు భరోసా కల్పిస్తాం
- కొనుగోలు కేంద్రాల నుండి ఎగుమతి చేసే ధాన్యం నాణ్యత ప్రమాణాలు
- పాటించాలి 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సిద్దిపేట
- గద్వాల్ మిల్లులకు పంపించడం జరిగింది
- రైతులు ఎవరు అధైర్య పడవద్దు అండగా ఉంటాం



**తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి మే 27** :క్షేత్రస్థాయిలో మెదక్ జిల్లా రామాయంపేట ౦ండలంలోని రాయలపూర్ దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంబంధిత రామాయంపేట తాహసిల్దార్ రజినీ,కొనుగోలునిర్వాహకులతో కలిసి కలెక్టర్ పరిశీలించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ముగింపు దశలో ఉ ౦దన్నారు. ధాన్యం కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని త్వరితగతిన రైస్ మిల్లులకు తరలించాలని నిర్వాహకులను ఆదేశించారు.ప్రస్తుతం జిల్లాలో 410 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఇప్పటివరకు 2 48 374. 280 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం 57 ,367 మంది రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి 421,74 కోట్ల రూపాయలు చెల్లించడం జరిగిందన్నారు. 188 కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి అయిందని వివరించారు.ధాన్యం కొనుగోలు నిర్వహకులు పాల్గొన్నారు.

# బుగ్గారం లో ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభం

### - ప్రారంభకులుగా చుక్క గంగారెడ్డి - ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేముల సుభాష్ - పాత్రికేయులు ప్రజలకు ప్రభుత్వాలకు వారదులుగా పని చేయాలి - అధ్యక్షుడు దూడ జీవన్






**తెలంగాణ కెరటం మే 27 దర్మపురి నియ్షొజక వర్గ ప్రథినిది:** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో సోమవారం అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ఆలిండియా మీడియా అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు చుక్క గంగారెడ్డి ప్రారంభించారు. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేముల సుభాష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ప్రారంభకులు చుక్క గంగారెడ్డి మాట్లాడుతూ సమాజంలో పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకం అని ప్రారంభకులుగా నన్ను పిలిచినందుకు ఎంతో సంతోషమని ప్రెస్ క్లబ్ బుగ్గారం వారికి కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు. పాత్రికేయులు ప్రజలకు - ప్రభుత్వాలకు వారధిగా నిస్వార్థం తో పని చేయాలన్నారు. సంఘాలకు అతీతంగా, రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి పరిష్కార దిశగా వార్తా కథనాలు ప్రచురించాలని సూచించారు. కొద్ది కాలంలోనే బుగ్గారం మండల ప్రెస్ క్లబ్ కార్యాలయ ఏర్పాటు కు కృషి చేసిన నూతన కార్యవర్గాన్ని ఆయన అభినందించారు. ముఖ్య అతిథిగా హాజరైన వేముల సుభాష్ మాట్లాడుతూ పత్రికలలో చిన్న పెద్ద అనేది ముఖ్యం కాదు వార్త ఎంత నిజాయితీగా ఉంది, ఉపయోగకరంగా ఉంది అనేది ముఖ్యం అని అన్నారు. ప్రజల సమస్యలను మా ప్రభుత్వ దృష్టికి, నాయకుల దృష్టికి తీసుకు వస్తె వెంటనే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దూడ జీవన్ మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ కార్యాలయం ఏర్పాటు కొరకు సహకరించిన ప్రజాప్రతినిధులకు, తోటి జర్నలిస్టు మిత్రులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో జర్నలిస్టులు ఉండాలనే ఉద్దేశంతో కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. పత్రికలు నిజాలను వాస్తవాలను ప్రజల సమస్యలను రాస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కమిటీ కార్యవర్గం, సభ్యులు, బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నగునూరి నర్సాగౌడ్, భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడు గాలిపల్లి మహేష్ మాజీ సర్పంచ్ సుద్దాల శరత్ చందర్, శ్రీ గ్లోబల్ పాఠశాల ప్రిన్సిపల్ నక్కరాజు, మాజీ ఎంపీటీసీ నగునూరి చిన్న రామగౌడ్, మండల అభివృద్ధి కమిటి కో - కన్వీనర్ పెద్దన వేణి రాగన్న, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సిపి



**తెలంగాణ కెరటం / ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి:** ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ కి నేడు జరుగుతున్న ఎన్నికల పోలింగ్ కేంద్రాలను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన పోలింగ్ తో పాటు మట్టేవాడ, హనుమకొండ పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఇస్లామియా కాలేజీ, కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పోలీస్ కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్బంగా పోలింగ్ కేంద్రాల్లో పోలీస్ బందోబస్తూ తో పాటు పోలింగ్ జరుగుతున్న తీరును పోలీస్ కమిషనర్ స్థానిక పోలీస్ అధికారులతో పాటు, పోలింగ్ కేంద్రం ఎన్నికల అధికారిని అడిగి తెలుసుకున్నారు.

## కామారెడ్డి పట్టణ 26 వార్డులో కాంక్రీట్ పై స్పందించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ



**తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 27**
ఈరోజు కామారెడ్డి పట్టణంలోని 26%ష్ట్ర% వార్డ్ లోని వీక్లీ మార్కెట్ పోచమ్మ టెంపుల్, దగ్గర్లో ఉన్న పకృతి వనం ఎదుట కంకర కుప్పలు ఉండడంవల్ల, వెంటనే కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ చంద్రశేఖర్ రెడ్డి. స్పందించి,అక్కడికి వెళ్లి అక్కడ మున్సిపల్ సిబ్బందితో కంకర కుప్పలను తీపించారు, ఇకపై ఎవరైనా కంకర గాని ఇటుకలు మరియు ఏదైనా కానీ కుప్పలు ఇక్కడ కనిపించిన చొ వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు....

## గ్రామపంచాయతీ ఆస్తుల తనిఖీలో భాగంగా జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య (ఆర్) వెంకటాపూర్ గ్రామాన్ని సందర్శించారు



తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి మే 27 :గ్రామపంచాయతీ ఆస్తుల తనిఖీలు భాగంగా సోమవారం రోజు రామయంపేట మండల పరిధిలోని వెంకటాపూర్( ఆర్) గ్రామపంచాయతీని జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య గ్రామాన్ని సందర్శించడం జరిగింది. తనిఖీలో భాగంగా గ్రామంలో గల హరితహారం నర్సరీ,డంప్ యార్డ్,పల్లె ప్రకృతి వనం, వైకుంఠధామం,క్రీడా ప్రాంగణం లను సదర్శించారు,అనంతరం గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించడం జరిగింది,ఈ సందర్భంగా డంప్ యార్డ్ నందు కంపోస్టు తయారీని చూసి డిపిఓ అభినందించడం జరిగింది. అనంతరం నర్సరీ నందు పెంచిన మొక్కని మరియు డంప్ యార్డ్ నందు తయారైన కంపోస్టు ఎరువును డిపిఓ గారికి పంచాయతీ కార్యదర్శి శ్యామల బహూకరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి గిరిజా రాణి.పంచాయతీ కార్యదర్శి శ్యామల పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ



**తెలంగాణ కెరటం/ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి:** హనుమకొండ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఆత్మకూరు మండల కేంద్రంలో మాట్లాడుతూ వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్ల లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కొరకై అహర్నిశలు శ్రమించిన పార్టీ కార్యకర్తలకు నాయకులకు పేరు పేరు నా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను మరియు తీన్మార్ మల్లన్న చేసిన సేవలు ఎంతోమంది విద్యార్థి విద్యార్థినిలకు చదువు పరంగా కావచ్చు వైద్యపరంగా అనునిత్యం శ్రమించి వారికి మంచి భవిష్యత్ అందించిన మన తీన్మార్ మల్లన్న గత ప్రభుత్వం ఎన్నో కేసులు పెట్టి ఎన్నో ఇబ్బందులు పెట్టిన భయపడకుండా బెదరకుండా ప్రజల పక్షాన ప్రజల గొంతై ప్రజల కొరకు పరితపించే వ్యక్తిగా తన పోరాటాన్ని కొనసాగించాడు ఇలాంటి వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ గుర్తించి పట్ట బద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడం చాలా ఆనందంగా ఉంది తీన్మార్ మల్లన్న కొరకై ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంతన్న ప్రభుత్వ సలహాదరు వేం నరేందర్ రెడ్డి మంత్రులు ఎమ్మెల్యేల సహకారం తో నా వంతుగా నేను ప్రచారాలు చేస్తూ నా వెంబడి ఉన్న కార్యకర్తలు నాయకులు నాపై నమ్మకంతో మరియు మల్లన్న మీద ఉన్న అపారమైన ప్రేమతో ప్రచారంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది తీన్మార్ మల్లన్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్లో గెలుపొంది మరెన్నో సేవలు రాష్ట్రానికి చేస్తారని తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయమని రామకృష్ణ చెప్పుకొచ్చారు.
ఈ కార్యక్రమం లో మండలధ్యక్షులు రమేష్ సర్పంచ్ రాజు జడ్పీటీసీ రాజు వాసు శామ్యూల్ అయోధ్య జయపాల్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ వేంకటేశ్వరుడి రథోత్సవం

- రాష్ట్ర నలుమూలల నుండి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు
- ముగిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి మే 27:** మొక్కిన మొక్కులు వెంటనే తీర్చే స్వామివారిగా ప్రసిద్ధిగాంచిన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా చివరి రోజు రథోత్సవ కార్యక్రమాన్ని సోమవారం ఆలయ అధికారులు వైభవంగా నిర్వహించారు. ఉదయం



4గంటల నుండి స్వామివారికి అర్చకులు శేషం సత్యనారాయణ చార్యులు, శేషం శ్రీనివాసచార్యులు, శేషం సుధీర్ చార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి ఉత్సవ విగ్రహాలను రథోత్సవంపై డప్పు చప్పుల్ల మధ్య పురవీధుల గుండా ఊరేగించారు. రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, గొడ్డు గోదా సల్లంగా ఉండాలని స్వామివారికి మొక్కులు చెల్లించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం, శకటోత్సవం, రథోత్సవ కార్యక్రమాలతోపాటు ఆలయం ముందు సంస్కృతిక కార్యక్రమాలను భక్తులను ఎంతగానో అక్కట్టున్నాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, చలువ పందిళ్ళు, వైద్యంతోపాటు అన్ని రకాల సౌకర్యాలను కల్పించినట్లు చెప్పారు. రథోత్సవం కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు ముగిసినట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కొండపర్తి రాజ్ కుమార్, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, ఆలయ చైర్మన్ గందె సంపత్, ఆలయజూనియర్ అసిస్టెంట్ బూట్ల కవిత శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు పైడిపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీసర్పంచ్ శ్రీమూర్తి రమేష్, పెసరి రాధాకృష్ణ, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విత్తన దుకాణాలలో అధికారుల ఆకస్మిక తనిఖీలు



**తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మే,27 :** కోరుట్ల మండల కేంద్రంలోని విత్తన అమ్మకాల దుకాణాలలో టాస్క్ ఫోర్స్ సీఐ సురేష్ బాబు, మండల వ్యవసాయ అధికారి నాగమణి సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. విత్తన డీలర్ ల వద్ద రిజిస్టర్లు, స్టాక్ బోర్డు, లైసెన్సులు, ఇతర పత్రాలు, గోడౌన్లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా నకిలీ విత్తనాలు నిర్మూలన ప్రధాన అంశంగా తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మకూడదని డీలర్లను ఆదేశించారు, విత్తనాలు అమ్మేటప్పుడు రైతులకు పూర్తి వివరాలతో కూడిన రసీదులు ఇవ్వాలని తెలిపారు. లూజు విత్తనాలు కానీ, నకిలీ విత్తనాలు కానీ అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నకిలీ విత్తనాలతో రైతులను మోసం చేస్తే చర్యలు తప్పవు

- త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దుద్దెడ గ్రామంలో ఉన్న సీడ్స్ & ఫర్టిలైజర్ షాప్ లో తనిఖీలు నిర్వహించిన త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ కొండపాక అగ్రికల్చర్ ఆఫీసర్ ప్రియదర్శని
- చిన్నకోడూరు మండల కేంద్రంలో చిన్నకోడూరు ఎస్ఐ బాలకృష్ణ, చిన్నకోడూర్ అగ్రికల్చర్ ఆఫీసర్ జయంత్ కలసి మండల కేంద్రంలో ఉన్న సీడ్స్ & ఫర్టిలైజర్ షాప్ లో తనిఖీలు నిర్వహించారు

**తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి:** ఈ సందర్భంగా ఇరువురు అధికారులు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సీడ్స్ అండ్ ఫర్టిలైజర్ షాపులలో తనిఖీల నిర్వహించిననిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, బిల్ బుక్, తదితర రికార్డ్స్ తనిఖీ చేసి షాప్ లో ఉన్నా సీడ్స్ మరియు ఫర్టిలైజర్ పరిశీలించారు. నకిలీ విత్తనాలు, కాలం చెల్లిన విత్తనాలు, కాలం చెల్లిన పురుగుమందులు, నకిలీ పురుగు మందులు అమ్మే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరియు తరచుగా షాపులను తనిఖీ చేయడం జరుగుతుందని, రైతులను మోసం చేయాలని చూసే షాపు యజమానులపై కఠినంగా వ్యవహరిస్తామని, రైతులు కూడా అప్రమత్తంగా ఉండి వ్యవసాయ అధికారులు సూచించిన విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. మరియు ఏ షాపులో కొన్న తప్పకుండా బిల్ తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో విడి విత్తనాలు, ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఉన్నట్లు నకిలీ పురుగు మందులు



కాలం చెల్లిన పురుగుమందులో విత్తనాలు ఎవరైనా అమ్ముతున్నట్లు సమాచారం వస్తే వెంటనే డయల్ 100 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ సమాచారం అందించాలని సూచించారు. లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 కు సమాచారం అందించాలని సూచించారు.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అందజేసిన ఇన్స్పెక్టర్

**తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి**
పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ CEIR టెక్నాలజీతో సహాయంతో ఫోన్ స్వాధీనం చేసుకుని తిరిగి బాధితులకు అప్పగించిన త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్. ఈ సందర్భంగా త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ జైన వైష్ణవి తన మొబైల్ ఫోను గత కొన్ని రోజుల క్రితం పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ కు రాగా కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన www.ceir.gov.in అనే వెబ్సైట్లో ఫోన్ యొక్క ఐఎంఈఐ నెంబర్ ను ఎంటర్ చేసి, బ్లాక్ చేయడం జరిగిందని. ఫోన్ దొరికిన వ్యక్తి దానిలో సిమ్ కార్డు వేసుకోవడంతో, ఈ వెబ్సైట్ ద్వారా అతని వివరాలతో కూడిన సమాచారం రాగానే ఫోన్ దొరికిన వ్యక్తి నుంచి ఫోన్ ను స్వాధీనం చేసుకుని, ఈరోజు బాధితురాలికి ఫోన్ అందజేయడం జరిగిందని తెలిపారు. ఎవరైతే ఫోన్ పోగొట్టుకుంటే మరియు గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకొని పోయిన వారు వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన CEIR




(సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్) పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చని, తద్వారా కోల్పోయిన ఫోన్ను తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మరియు ఎవరన్నా సెకండ్ హ్యాండ్ ఫోన్స్ అమ్మితే కొనవద్దని సూచించారు.

# నాట్య పోటీలలో అవార్డులు అందుకున్న వారిని సత్కరించిన ఎమ్మెల్యే




**తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మే, 27 :** గుంటూరు జిల్లా చిలకలూరిపేటలో జరిగిన కళా నిలయం జాతీయ స్థాయి నృత్య పోటీలలో మీనాక్షి నృత్య కళా నిలయం విద్యార్థులు కుమారి శ్రీగాయత్రి, వంగల శ్రీనిధి, నాట్య గురువు శ్రీవాణి పాల్గొనగా, పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కళా నిలయం నిర్వాహకులు నాట్య మయూరి అవార్డు, నాట్య గురువు తోట శ్రీవాణికి నవరస నాట్య మయూరి అవార్డును ప్రధానం చేశారు. వీరిని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ సోమవారం అభినందించారు. అవార్డులు అందుకున్న వారిని మీనాక్షి నృత్య కళా నిలయం ముఖ్య న్యాయ సలహాదారు అరుణ్ చారి, గౌరవ అధ్యక్షులు గుర్రాల గంగాధర్, నునుగొండ నరేందర్, శ్రీ భారతి విద్యా నికేతన్ కరస్పాండెంట్ కె.రమేష్, ఇన్చార్జ్ కె.శివ చరణ్, కళాకారులు మేదిని భుజంగ రావు తదితరులు అభినందించారు.

# విత్తనాల పై అవగాహన...

- నిషేధిత గ్లైసెల్ విత్తనాలు కొంటే చట్టరీత్య నేరం
- వ్యవసాయ విస్తరణ అధికారి : అంజన్న చౌదరి

**తెలంగాణ కెరటం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిది : మే 27**
కౌటాల మండలంలోని గుండాయిపెట్ గ్రామంలో విత్తనాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారి అంజన్న మాట్లాడుతూ రైతులు అందరు కూడా లైసెన్స్ ఉన్న షాప్ లో మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి. విత్తనాలు కొన్న షాప్ నుంచి కచ్చితంగా బిల్ తీసుకోవాలి. అలాగే ఆ బిల్ మీద షాప్ పేరు, జిఎస్టి నెంబర్, షాప్ అడ్రెస్, షాప్ యజమాని సంతకం, సెల్ ఫోన్ నెంబర్లు ఉన్నాయా లేద అని చూసుకోవాలి. అలాగే తీసుకున్న బిల్ ను మన పంట చేతికి వచ్చేదాకా దాచి ఉంచాలి. లేని యెడల మొలక శాతం రాకున్న, సరిగ్గా కాపు లేకున్నా లీగల్ గా కప్లైంట్ చేయచ్చు. తీసుకున్న పాకెట్స్ మీద లేబల్ మీద లాట్ నెంబర్, బ్యాచ్ నెంబర్, డేట్ అఫ్ టెస్టింగ్, విత్తనాల రకం, కంపెనీ పేరు ఉన్నాయా అని చూడాలి. అలాగే ఓపెన్ చేసిన ప్యాకెట్స్



గానీ లూస్ విత్తనాలు గాని తీసుకోరాదు. ముఖ్యంగా నిషేధిత బిజీ - 3 ( గ్లైసిల్ ) విత్తనాలు ఎట్టి పరిస్థితి లో కొనరాదు అని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్న యువకుడు



**తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 27:** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ మహిళకు అత్యవసరంగా రక్తం అవసరం కావడంతో వెంటనే కామారెడ్డి జిల్లా కేంద్రం అశోక్ నగర్ కాలనీకి చెందిన మహమ్మద్అ నే యువకుడు ఓ పాజిటివ్ రక్తాన్ని పేషెంట్ కు అందజేశారు. తాడ్వయి మండలం నందివాడ గ్రామానికి చెందిన లక్ష్మికి బ్లడ్ తక్కువ కావడంతో ఓ పాజిటివ్ తక్కువగా దొరుకుతున్నందున వారి బంధువులు ఆందోళన గురి కావడంతో విషయం తెలుసుకున్న నయీమ్ వెంటనే వెళ్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదానం చేశారు. ఈ యువకుని పలువురు అభినందించారు.

# జిల్లాలో పంచాయతీరాజ్ కమిషనర్ ఆధ్వర్యంలో స్పెషల్ టీం పర్యటన

- వైకుంఠధామం, క్రీడా ప్రాంగణం, నర్సరీలు, కంపోస్టు షెడ్లు, హరితహారం పనుల పరిశీలన..




**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, మే 27 (తెలంగాణ కెరటం):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన పనులను, ప్రస్తుతము జరుగుతున్న పనులను పరిశీలించటం కోసం పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశానుసారము స్పెషల్ టీం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లో పర్యటించారు. ఈ పర్యటనలో షామీర్ పేట మూడు చింతలపల్లి మండలాలలో చేపడుతున్న పనులను, వైకుంఠధామం, క్రీడా ప్రాంగణం, నర్సరీలు, కంపోస్టు షెడ్లు, హరితహారం పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ డి ప్రత్యేక అధికారి మమత, డి ఆర్ డి ఓ సాంబశివరావు, ఈసీ సూర్య, శివ తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కేంద్రము ఏర్పాట్ల పరిశీలన

- కమిషనర్ ఆఫ్ పోలీస్ తరుణ్ జోషి, రిటర్నింగ్ అధికారి గౌతమ్, డిసిపి పద్మజ

**మేడ్చల్ మల్కాజిగిరి, మే 27 (తెలంగాణ కెరటం):** కీసర మండలం భోగారం గ్రామం లోని హెూలీ మేరీ కళాశాల లో మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం అసెంబ్లీ సెగ్మెంట్ లైన మేడ్చల్, మల్కాజిగిరి, కుత్బుల్లాపూర్, కూకట్పల్లి, ఉప్పల్, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ ఏర్పాటు కేంద్రాలను కమిషనర్ ఆఫ్ పోలీస్ తరుణ్ జోషి, మల్కాజ్గిరి జిల్లా రిటర్నింగ్ అధికారి గౌతమ్, డిసిపి పద్మజ తో కలిసి ఏర్పాట్లను సోమవారం పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు. అవసరమైన చోట్ల పలు సూచనలు సలహాలు తెలియజేశారు. ప్రతి కౌంటింగ్ సెంటర్లో సి సి కెమెరా, బారి కేడింగ్, కరెంటు ఇంటర్నెట్, మౌలిక వసతుల గురించి కలెక్టర్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కు వివరించారు. ఏజెంట్ ల సమక్షంలో కార్యక్రమం



పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బ్యాంక్‌లో రైతు తాకట్టు పెట్టిన బంగారం మాయం?

**హైదరాబాద్ స్టేట్ బ్యూరో (కుమారస్వామి) తెలంగాణ కెరటం**
**ములుగు జిల్లా (మే 27) :** ములుగు జిల్లా రాజుపేట కెనరా బ్యాంక్‌లో తాకట్టు బంగారం మాయమైన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వ్యవసాయం నిమిత్తం పలువురు రైతులు సదరు శాఖలో బంగారం తాకట్టు పెట్టుకుని రుణం తీసుకు న్నారు. కోటి 38 లక్షల విలువ చేసే దాదాపు రెండు కిలోల మేర బంగారంను బ్యాంక్ అప్రైజర్ కొట్టేసి నట్లు వార్షిక ఆడిట్‌లో అధికారులు గుర్తించారు. బ్యాంకులోని నిల్వలకు తాకట్టు లెక్కలకు పొంతన లేకపోవడంతో బ్యాంక్ మేనే జర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వెంటనే మేనేజర్ బ్యాంక్ అప్రైజర్‌ను సంప్రదించేందుకు ప్రయత్నం చేయగా ఆయన అప్పటికే గ్రామం విడిచి భార్య, పిల్లలతో ఉడాయిం చినట్లు తెలుస్తోంది. ఇదే విషయమై మంగపేట పోలీసులకు బ్యాంక్ మేనే జర్ ఫిర్యాదు చేశారు. మంగపేట ఎస్.ఐ రవికుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. బాధితులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా ప్రస్తుత రేటు ప్రకారం డబ్బులు వారి ఖాతాల్లో జమ చేస్తామని కెనరా బ్యాంక్ అడిషనల్ డిప్యూటీ మేనేజర్ శ్రీనివాస రావు తెలిపారు.





# నల్లమల టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ కోర్ ఏరియాలోని గ్రామాల ప్రజలకు పునరావాసం కల్పించాలి: జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్



**తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మే 27):** నల్లమల్ల టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ కోరి ఏరియాలోని గ్రామాల తరలింపుకు పునరావాసం కల్పించే గ్రామాల్లో కుటుంబాలకు కావలసిన అన్ని సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ భవనంలోని విడియో కాన్ఫరెన్స్ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన డిస్ట్రిక్ట్ లెవెల్ కమిటీ సమావేశంలో అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో గల సార్లపల్లి,కుడిచింతల బైలు,కొల్లం పెంట, కొమ్మన్ పెంట గ్రామాలను పెద్దకోత్త పల్లి సమీపంలోకి తరలించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో గల గ్రామాలైన సార్లపల్లి, కొల్లంపెంట, కుడిచింతల బైలు, గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా తమ గ్రామాలను జాతీయ పులుల సంరక్షణ అథారిటీ వారికి అప్పగించడం, ఆ గ్రామాల ప్రజల పునరావాసం కొరకు ప్రభుత్వం నుండి వారికి రావాల్సిన నష్టపరిహారం డబ్బు రూపకంలో మరియు భూమి రూపకంలో అందజేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో రెవిన్యూ భూమి అందుబాటులోకి లేకపోవడంతో భాచారం అటవీ ప్రాంతంలో నీ భూమి వారికి అప్పగించడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు, ఫ్యామిలీని ఒక యూనిట్ గా తీసుకోవడం జరుగుతుందని ఒక ఫ్యామిలీకి 15 లక్షల నష్టపరిహారం ఇవ్వనున్నట్లు, భూమి కావాలనుకున్న వారికి భూమిని ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పునరావాస కేంద్రం కోసం కేటాయించిన ప్రాంతా అభివృద్ధికి సంబంధిత శాఖల అధికారులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. అందుకు కావలసిన నిధులు అటవీ శాఖ వద్ద అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గ్రామ ప్రజలతో జిల్లా కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు . గ్రామ ప్రజల ప్రతిపాదనలను కలెక్టర్ సానుకూలంగా విన్నారు. అనంతరం సంబంధిత శాఖ అధికారులకు వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేసించినారు.పునరావాస కేంద్రంలో ఏర్పాటు పనులపై గ్రామ ప్రజల సంతృప్తి వ్యక్తం చేసి పునరావాసనికి తరలి వెళ్లేందుకు అంగీకరించారు. గ్రామ ప్రజల పలు రకాల ప్రతిపాదనలను కలెక్టర్ ఈ సందర్భంగా అంగీకరించారు. అన్ని శాఖలతో సమన్వయం చేసుకొంటూ పనులు త్వరగా పూర్తి చేయాలనిఅధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా అటవీ అధికారి రోహిత్ గోపిడి స్వచ్ఛందంగా తమ గ్రామాలను అప్పజెప్పిన ప్రజలకు వాళ్లకు అవసరమైన ఇళ్లను భూములను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు రూపొందించి కలెక్టర్ కి వివరించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లు కుమార్ దీపక్, సీతారామారావు, జిల్లా అటవీ అధికారి రోహిత్ గోపిడి మరియు జిల్లా అధికారులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మూరిని మర్యాదపూర్వకంగా కలిసిన ఉత్కం ఆంజనేయులు గౌడ్



**తెలంగాణ కెరటం మద్దూరు ప్రతినిధి మే(27):** మాజీ ఎమ్మెల్యే జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ని సోమవారం రోజున మర్మాముల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఉత్కం ఆంజనేయులు గౌడ్. మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం చేయాలని పార్టీ కొరకు కష్టపడ్డవారికి తప్పకుండా మంచి ఫలితాలు దక్కుతాయి తెలిపినన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కామిడి జీవన్ రెడ్డి,ఇప్ప నిశికాంత్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి ఉట్ల శ్రీధర్ రెడ్డి,ఇప్ప నిశికాంత్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,నందరగిరి సత్యనారాయణ,చిగుళ్ల రాములు,ఇండ్ల చంద్రమౌళి,డాకురి విద్యాసాగర్ రెడ్డి,మాళ్ళ రాజు, తదితరులు పాల్గొన్నారు.




తుర్కపల్లి మండల కేంద్రంలో తన సతీమణి తో కలిసి ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకున్న తీన్మార్ మల్లన్న ఏ చింతన నవీన్

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు వెల్లడి



హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో మరిన్ని సంచలన విషయాలు వెలుగు చూశాయి. విచారణ సందర్భంగా రాధాకిషన్ రావు వాంగ్మూలంలో అనేక విషయాలు వెల్లడించారు. బిఆర్ఎస్ కు ఇబ్బందిగా తయారైన వ్యక్తులపై నిఘా పెట్టినట్లు తెలిపారు. కుత్బుల్లాపూర్ ఎంఎల్ఏతో విభేదాలున్న శంబీపూర్ రాజు పై నిఘా పెట్టినట్లు తెలిపారు. జానా రెడ్డి కుమారుడు రఘువీర్ రెడ్డి, వంశీ కృష్ణ, కవ్వంపల్లి సత్యనారాయణల ఫోన్లు ట్యాప్ చేసినట్లు వెల్లడించారు. బిఆర్ఎస్ పార్టీని ట్రోలింగ్ చేసిన వారిని ప్రణీత్ రావు టార్గెట్ చేసినట్లు విచారణలో వెల్లడయింది. కాంగ్రెస్, బిజెపి నేతలకు డబ్బు సాయం చేసిన వారిపై నిఘా పెట్టినట్లు రాధాకిషన్ రావు ఒప్పుకున్నారు. కడియం శ్రీహరి, రాజయ్య విభేదాలపై నిఘా పెట్టామన్నారు. రేవంత్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు, ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్, తీగల కృష్ణా రెడ్డి, తీన్మార్ మల్లన్న, ఈటల రాజేందర్, అర్వింద్ ఫోన్లను ట్యాప్ చేసినట్లు కూడా రాధాకిషన్ రావు వెల్లడించారు.

# జూన్ 1న ఇండియా కూటమి భేటీ!




న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికలలో తమ పనితీరును అంచనా వేసి ఫలితాలకు ముందుగానే తమ వ్యూహాన్ని రూపొందించుకోవడానికి ప్రతిపక్ష ఇండియా కూటమికి చెందిన అగ్రనాయకులు జూన్ 1న సమావేశం అయ్యే అవకాశాలు కనపడుతున్నాయి. ఆఖరి దశ ఎన్నికలు జరుగుతున్న రోజునే జూన్ 1న మధ్యాహ్నం ఢిల్లీలో కూటమికి చెందిన అగ్రనేతలు సమావేశమయ్యే అవకాశాలు ఉన్నట్లు వర్గాలు వెల్లడించాయి. ఏడు దశల ఎన్నికలలో తమ పనితీరును విశ్లేషించుకుని, జూన్ 4న ఫలితాలకు ముందుగానే తాము అనుసరించాల్సిన వ్యూహాన్ని గురించి వారు చర్యించనున్నట్లు వర్గాలు తెలిపాయి. కేంద్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రాకుండా నిలువరించగలమని, సొంతంగా తామే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ప్రతిపక్ష కూటమి భావిస్తున్నట్లు వారు చెప్పారు. జూన్ 1న జరిగే సమావేశాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఏర్పాటు చేస్తున్నారని వర్గాలు తెలిపాయి. ఎన్నికల తర్వాత ఆమే మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్నామని ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలోని అధికార కూటమి కూడా ధీమా వ్యక్తం చేస్తోంది. ఇండియా కూటమి ఏర్పాటు చేసేందుకు 28 ప్రతిపక్ష పార్టీలు జతకట్టాయి. అయితే నితిష్ కుమార్ సారథ్యంలోని జనతా దళ్(యు), రాష్ట్రీయ లోక్ దళ్ తదనంతరం ఎన్‌డిఎలో చేరిపోయాయి.

# ప్రధాని మోడీ హెచ్‌పి శ్రేయోభిలాషి కారు : ప్రియాంక గాంధీ



న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా సోమవారం బిజెపిపైన, ప్రధాని నరేంద్ర మోడీపైన తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వం 'కూల్చివేత'కు ప్రయత్నించిన ప్రధాని మోడీ హిమాచల్ ప్రదేశ్ శ్రేయోభిలాషి కారు అని ప్రియాంక అన్నారు. చాంబా పట్టణంలో చారిత్రక చౌగన్‌లో ఒక ఎన్నికల ర్యాలీలో ప్రియాంక ప్రసంగిస్తూ, ఎన్నికైన ప్రభుత్వాన్ని ధన బలం ఉపయోగించి ఎంఎల్ఎల కొనుగోలు ద్వారా కూల్చేందుకు ప్రధాని ప్రయత్నించారని ఆరోపించారు.'మనం కోరే నిజాయతీ రాజకీయాలు ఇవేనా' అని ఆమె అడిగారు. అవినీతి పద్ధతులకు పాల్పడైనా సరే నయానా భయాన అధికారాన్ని నిలబెట్టుకోవాలని ప్రధాని మోడీ, బిజెపి నేతలు అనుకున్నారని కూడా ఆమె ఆరోపించారు. అటువంటి పద్ధతుల ఫలితమే అగ్నివీర్ పథకం అని ఆమె అన్నారు. ప్రధాని మోడీ హిమాచల్, చాంబా ప్రజలతో 'సంబంధం కోల్పోయారు' అని కూడా ప్రియాంక విమర్శించారు. 2003 వరద విపత్తు సమయంలో ఆయన ఒక పర్యాటకుడుగా మాత్రమే రాష్ట్రాన్ని సందర్శించారని, సాయం అందించలేదని ఆమె ఆరోపించారు. మోడీ హిమాచల్‌ను తన రెండవ ఇంటిగా పేర్కొన్నప్పటికీ నిరుడు హిమాచల్‌లో వర్షాకాలంలో విపత్తు సమయంలో బిజెపి ఎటువంటి సాయమూ కల్పించలేదని ఆమె ఆక్షేపించారు. అందుకు విరుద్ధంగా కాంగ్రెస్ నాయకులు రాష్ట్రంలో మకాం వేసి, ప్రజల బాధ పంచుకున్నారని, సహాయం అందజేశారని ఆమె తెలిపారు. అధిక నిరుద్యోగిత రేటుకు, ప్రభుత్వ రంగంలో ఖాళీలకు బిజెపి లోపభూయిష్ట విధానాల కారణం అని ప్రియాంక పేర్కొన్నారు. మోడీ కోటీశ్వరుల మిత్రులను మాత్రమే బిజెపి 'ఇష్టపడింది' అనిఆమె ఆరోపించారు. 'బిజెపి హయాంలో రైతులు తమ పంటలకు గిట్టుబాటు ధర పొందడం లేదు, ఉద్యోగం లేని యువజనుల సంఖ్య70 ఏళ్లలో అత్యధికం, నిత్యావసర వస్తువుల ధరలు మిన్నంటుతున్నాయి. కానీ ప్రధాని నోటి నుంచి నిరుద్యోగిత, ద్రవ్యోల్బణం వంటి మాటలను మీరు వినరు' అని ప్రియాంక అన్నారు. ప్రజలను సాధికారులను చేయడానికి బదులు బిజెపి ప్రభుత్వం సమాజాన్ని బలహీనం చేయజూసిందని ప్రియాంక ఆరోపించారు.

# బిజెపి పిటిషన్‌ను తిరస్కరించిన సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ: ఈ నెల ప్రారంభంలో బిజెపి తృణమూల్ కాంగ్రెస్‌ను అవినీతిపరులుగా, హిందువులకు వ్యతిరేకమైనదిగా చిత్రీకరిస్తూ కనీసం 4 దినపత్రికలలో ప్రకటనలు ప్రచురించింది. లోక్ సభ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించేలా ఎలాంటి ప్రకటనలను ప్రచురించకూడదని సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పుపై జోక్యం చేసుకోవడానికి నిరాకరించిన కలకత్తా హైకోర్టు ఆదేశాలపై భారతీయ జనతా పార్టీ (బిజెపి) దాఖలు చేసిన పిటిషన్‌ను స్వీకరించడానికి సుప్రీంకోర్టు సోమవారం నిరాకరించింది. హైకోర్టు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోవడానికి న్యాయమూర్తులు జెకె. మహేశ్వరి, కెవి. విశ్వనాథన్‌లతో కూడిన వెకేషన్ బెంచ్ నిరాకరించింది. "ప్రాథమిక సాక్ష్యాధారాల (ప్రైమా ఫేసీ) దృష్ట్యా ప్రకటన అవమానకరమైనది" అని బెంచ్ పేర్కొంది. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ రాజకీయ పార్టీలు, నాయకులు, అభ్యర్థులు ధృవీకరించని ఆరోపణల ఆధారంగా తమ ప్రత్యర్థులను విమర్శించడాన్ని నిషేధిస్తుంది.

# మోడీ ముజ్రా డాన్స్ వ్యాఖ్యలపై ఖర్గే ఆగ్రహం

సాసారామ్ : ప్రధాన మంత్రి నరేంద్రమోడీ విపక్ష నేతలను ఉద్దేశించి చేసిన 'ముజ్రా ' డాన్స్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బీహార్ ప్రజలను మోడీ అవమానిస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నేత, మహాఘట్ బంధన్ అభ్యర్థి మనోజ్‌కుమార్ తరఫున బీహార్ లోని సాసారామ్ లోక్‌సభ నియోజక వర్గంలో ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఖర్గే మాట్లాడుతూ , ముజ్రా డాన్స్ ఇక్కడే జరిగినట్టు ప్రధాని మాట్లాడడం బీహార్ ప్రజలను మోడీ అవమానించడమేనని వ్యాఖ్యానించారు. శుక్రవారం నాడు బీహార్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో మోడీ ముజ్రా వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ తనను తాను ఒక మాస్టర్ (తీస్మార్‌ఖాన్ ) అనుకుంటున్నారని, చాలా తప్పుడు అభిప్రాయంలో ఆయన ఉన్నారని, ప్రజలే మాస్టర్లని, ఆయన ఒక నియంత అని ఖర్గే విమర్శలు గుప్పించారు. మోడీ మూడోసారి ప్రధాన మంత్రి అయితే ప్రజల గొంతు అణచి వేస్తారని హెచ్చరించారు. ఈ ఎన్నికలు ప్రజలకు , మోడీకి మధ్య జరుగుతున్న ఎన్నికలని, రాహుల్‌కు మోడీకి మధ్య జరుగుతున్న ఎన్నికలు ఎంతమాత్రం కావని, ఖర్గే తెలిపారు. ప్రధాని సంపన్నులను అక్కున చేర్చుకుంటారే కానీ పేద ప్రజలను కాదని



అన్నారు. బీహార్ లోని సాసారామ్ , నలందా, పాట్నా, సాహిబ్, పాటలీపుత్ర , ఆగ్రా, బక్సర్, కరకాట్, జెహ్నాబాద్ లోక్‌సభ నియోజక వర్గాల్లో జూన్ 1న ఏడవ విడత ఎన్నికల్లో భాగంగా పోలింగ్ జరగనుంది.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, **EDITOR: KUKKLA RAJU**. **RNI No. TELTEL/2022/82307** Cell : 9032191112 **Email;Telanganakeratamnewspaper@gmail.com https.// telanganakeratam.net**